
రామాయణం

# శ్రీరామ పధము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# శ్రీరామపథము

## శ్రీమద్వాల్మీకి రామాయణము ఆధారముగా



56079

రచన

శ్రీ నందనవనం. లక్ష్మణరావు

# శ్రీరామజయము

## ప్రార్థన

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే॥

కూజంతం రామ రామేతి మధురం మధురాక్షరమ్
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకి కోకిలమ్॥

అంజనానందనం వీరం జానకీ శోక నాశనం
కపీశమక్షహంతారం వందే లంకా భయంకరమ్॥

వేదవేద్యే పరేపుంసి జాతే దశరథాత్మజే
వేదః ప్రాచేతసాదాసీత్ సాక్షాద్రామాయణాత్మనా॥

నమోస్తు రామాయ సలక్ష్మణాయ దేవ్యైచ తస్యై జనకాత్మజాయై
నమోస్తు రుద్రేంద్రయమానిలేభ్యో నమోస్తు చంద్రార్కమరుద్గణేభ్యః॥

ఓం యదక్షర పదభ్రష్టం
మాత్రాహీనంచ యద్భవేత్
తత్సర్వం క్షమయాదేవ
పరమేశ నమోస్తుతే॥

# పరిచయము

వృత్తి రీత్యా నేను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో భూమి కొలతల శాఖలో ఉద్యోగము చేసి (Survey and Laund Records Department Govt. of A.P.) పదవీ విరమణ చేసిన వాడను

శ్రీమద్వాల్మీకి రామాయణము (సీతారామ కథ) ఆధారము చేసుకొని భౌగోళిక నైసర్గిక పటములకు ప్రాముఖ్యత విస్తూ శ్రీరామ కథను ఒక చిన్న పుస్తకముగా రచన సాగించినాను.

రామాయణ కాలమునాటి నగరములు నదులు, పర్వతములను గుర్తించుటలో పలు గ్రంథాలయములలోని గ్రంథములను (Survery of India) పటములను పరీక్షించడము జరిగినది పురాణేతి హాసము లలోని ప్రాచీన నామములు కాలాంతరమున మార్పుచెంది ఇప్పుడున్న అధునిక నామములు తెలుసుకొనుటకు ప్రయత్నము జరిగినది.

ఈ విధముగా సమాచార సేకరణ జరిగినది శ్రీరామాయణము ను ఒక్కొక్క కాండము మూడు భాగములుగా విభజింపబడినది.

1. శ్రీ సీతారాముల కథ
2. ఆసేత హిమాచలము కథలోని పాత్రలు సంచరించిన మార్గములు స్థలములు ప్రతి కాండమునకు సంబంధించిన పటముతో గుర్తించుట
3. కథలోని పాత్రలు స్థలములు వీటి ఆదునిక నామములు, అవి వున్న రాష్ట్రములు తత్సంభతి విశేషాంశములను వివరించుట ఈ రచన ముఖ్యోద్దేశము ఈనాటి విద్యార్థులకు ప్రాచీన భారత దేశపు పురాణేతి హాసముల ప్రాముఖ్యత వాటిలోని స్థలముల యొక్క భౌగోళిక నిర్ణయము ధృవపరచుట నాకున్న పరిమిత జ్ఞానము తో ప్రయత్నించితిని.

ఈ రచనకు నాకు సహాయపడిన గ్రంథములు


1. శ్రీ మద్వాల్మీకి రామాయణము
2 నెల్లూరు వాస్తవ్యులు ప్రఖ్యాత న్యాయ వాదులు శ్రీ మాముడి పూడి రామక్రిష్ణయ్య గారి విరచిత శ్రీమద్రామాయణ
3. కథామృతము పూర్వగాథాలహరి
4. India in the Ramayana Age by Sri S.N. Vya
5. Ramayana and Lanka Parts 1 & 2 by Sri T. Parama Siva Iyer
6. Histori city of Ramayana and India and cylon by S C. D.E.
7. Gegoraphic concept in Ancient India
8. Ancient Geography of India by Aleyander cunningham
9. The Ramayana in Historical of perceptive by H D. Sankalia.

# శ్రీ రా మ ప థ ము

## శ్రీ మద్రామాయణ మహిమ

శ్లో॥ వాల్మీకి గిరి సంభూతా రామసాగర గామినీ
పునాతి భువనం పుణ్యా రామాయణ మహానదీ
శ్లోకసార సమాకీర్ణం సర్గకల్లోల సంకులమ్
కాండగ్రాహమహామీనం వందే రామాయణార్ణవమ్

శ్రీ మద్రామాయణము ఆదికావ్యము వాల్మీకి మహర్షి విరచితము. ఈ మహోన్నతమైన చరిత్రకు "సీతయాశ్చరితం" పౌలస్త్య వధ అను పేర్లు గలవు.

ధర్మార్థకామ మోక్షములను చక్కగా ప్రతిపాదించునది సముద్రమువలె రత్నసంపన్నమైనది గనుక శ్రీ మద్రామాయణము ఆర్ష సంప్రదాయములో ఒక మహోన్నతస్థానమును సంతరించుకొన్నది.

## శ్రీమద్రామాయణ పుట్టు పూర్వోత్తరాలు

శ్రీ మద్రామాయణ గ్రంథకర్తయైన శ్రీ మద్వాల్మీకి మహర్షి ఆశ్రమము చిత్రకూట సమీపమున గలదనియు సీతారామలక్ష్మణులు అరణ్యవాసము కాలమున ఈ ఆశ్రమమునకు వచ్చి వాల్మీకి మహర్షిని సందర్శించినట్లు ప్రతీతి.

ఒకనాడు నారదమహర్షి వాల్మీకి మహర్షి ఆశ్రమమునకు అరుగుదెంచినారు. వాల్మీకి మహర్షి వారిని సత్కరించి మునీంద్రా! ఈ లోకములో గుణవంతుడు, వీర్యవంతుడు ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యవాక్కుగలవాడు, సమస్త ప్రాణులకు హితుడు, విద్వాంసుడు సమర్థుడు ధృఢవ్రతుడు, శుద్ధచారిత్రము గలవాడు, సర్వదాప్రియ దర్శకుడు, ధృతికలవాడు, క్రోధమును జయించినవాడు, ద్యుతిమంతుడు, అనసూయకుడు, రోషము కలిగినపుడు దేవతలకు సైతము భయము కలిగించువాడు-ఇట్టి పదునారుగుణములు గలిగిన వారు నరులలో ఎవరైనగలరా? (బాల. 1-1 నుండి 5) అని ప్రశ్నించెను.

అందులకు నారదుడు. "మహర్షీ! నరులలో ఇంతటి ఉత్తము డుండుట చాల దుర్లభము. కాని అట్టి గుణములుగల ఉత్తమమానవు డొకడున్నాడు." అని చెప్పి శ్రీరామకథను సాంతముగా వినిపించి దేవ లోకమునకు వెడలెను. (బాల 1-6)

తరువాత వాల్మీకి, తన శిష్యుడు వెంటరాగా స్నానమునకై నదికి వెడలెను,

మహర్షి అచటి ప్రకృతి సౌందర్యము ను తిలకించుచున్న సమ యమున ఒక దృశ్యము తనకంటపడినది.

ఒక క్రౌంచ మిథునము చెట్టుమీద క్రీడించుచుండగా బోయ వాడొకడు పోతుక్రౌంచముపై బాణము వేసెను. అది విలవిల తన్ను కొనుచు నేలకొరిగెను. ఈ విషాదదృశ్యమును చూచినపుడు వాల్మీకి హృదయము ద్రవించినది. వెంటనే ఆయన నోటివెంట అప్రయత్నము శోకపూరితమైన మాటలు వెలువడినవి.

మా నిషాద ప్రతిష్ఠాం త్వమగమశ్శాశ్వతీస్సమాః
యత్క్రౌంచ మిథునాదేక మవధీః కామ మోహితమ్.
(మం. 2-15)

ఈ మాటలు ఆయన మనస్సును కలచి వేసినవి. జపమునకు కూర్చున్నపుడు గూడ ఏకాగ్రత కుదరలేదు. అట్టి సమయమున తన ఆశ్రమమునకు అరుగుదెంచిన బ్రహ్మదేవునికి అర్ఘ్యపాద్యాదులనర్పించి నాడు. పరధ్యానముగ నుండిన వాల్మీకి ఆవేదనను గ్రహించిన బ్రహ్మ దేవుడు మహర్షిని ఊరడించి. "మహర్షీ! నీవు పలికిన మాటలు శ్లోక రూపమే. నా సంకల్పము ననుసరించి నీ మాటలను సరస్వతీ దేవియే ఛందోబద్ధమైన శ్లోకముగా నీ నోట పలికించినది. (బాల 2-30)

శ్లో॥ శ్లోక ఏవత్వయాబద్ధో నాత్ర కార్యా విచారణా
మచ్ఛన్దాదేవతే బ్రహ్మన్ప్రవృత్తేయం సరస్వతీ.
(బాల 2-30)

నారదముని వలన విన్న రామకథను శ్లోకరూపమున రచింపు

మని వాల్మీకి మహర్షికి బ్రహ్మ చెప్పెను. మరియు, మహర్షీ! రామ కథలోని సీతారామలక్ష్మణులు, రాక్షసులు మొదలైనవారి రూపురేకలు నడవడికలు, సంకల్పములు-బహిర్గతమైనవి గాని, రహస్యమైనవి గాని నీ మనస్సునకు గోచరింపగలవు. నీ కార్యము సత్యదూరము గానిది నీకు శాశ్వత కీర్తి లభించును. ఈ కథ విన్నవారికి పాపములు నశించి పోవును." అని చెప్పి అంతర్ధానమయ్యెను. (బాల. 2-33,34,35)

కరతలామలకములవలె అన్ని విషయములు గోచరించుచుండ వాల్మీకి కావ్యమును రచించెను.

ఓం శాంతిః

జై శ్రీరామ్

# శ్రీరామపథము
# శ్రీమద్వాల్మీకి రామాయణము
# బాలకాండము

శ్రీ రామచంద్రుడు జన్మించిన 1 అయోధ్యానగరము గంగా నదికి ఉత్తరమున గల 2కోసల దేశపు రాజధాని ఈ పట్టణము 3సరయూ నదికి దక్షిణ తీరమున నున్నది. సూర్యవంశపు రాజశ్రేష్ఠుడగు మనువుచే నిర్మితమైన ఈ మహానగరము పండ్రెండు యోజనముల నిడివి మూడు యోజనముల వెడల్పు గలిగి సకల సదుపాయములతో విరాజిల్లుచు. "అయోధ్య" అను సార్థక నామము (శత్రువులు జయింపనలవి కానిది) గలిగి యుండెను.

అయోధ్యను పరిపాలించుచుండిన దశరథ మహారాజునకు కౌసల్య, సుమిత్ర, కైకేయి అను ముగ్గురు భార్యలు కలరు.
మంత్రులు ఎనమండుగురు,
పురోహితులు : వసిష్ఠుడు. వామదేవుడు.

దశరథుని పాలన చక్కగా సాగిపోవుచుండేను. వృద్ధాప్యదశకు చేరుకుంటున్న కొలది తనకు ఇక్ష్వాకు వంశోద్ధారకుడు కలుగలేదను

మనోవ్యథ పీడించుచుండెను అందు వలన పుత్ర సంతానము కొరకు గురువులైన వసిష్ఠుడు, వామదేవుడు, సుయజ్ఞుడు, జాబాలి, కాశ్యపుడు మొదలగు వారితో సంప్రదించెను.

ఋష్యశృంగుని పురస్కరించుకొని వసిష్ఠాదులు అశ్వమేధ యాగము జరిపించినారు, తదుపరి వంశవృద్ధి కొరకు పుత్రకామేష్టియాగము జరిపింప బడినది.

దశరథుడు చేయు యాగమందు హవిర్భాగము స్వీకరించుటకై బ్రహ్మాదిదేవతలు ఒకచోటి సమావేశమైనారు. రావణాసురుని అకృత్యములు గురించి దేవతలు బ్రహ్మతో విన్నవించుకొన్నారు. రావణుడు మానవుని చేత మాత్రమే మరణించగలడు. గావున విష్ణుమూర్తి తన స్వరూపమును నాలుగు భాగాలుగా విభజించుకొని నలుగురు పుత్రులుగా దశరథునికి కలుగునట్లు బ్రహ్మ వచించెను.

దేవతలు బ్రహ్మదేవుని ఆజ్ఞానుసారము ఇంద్రుడు వాలిని, సూర్యుడు సుగ్రీవుని, బ్రహ్మ జాంబవంతుని బృహస్పతి తారుని కుబేరుడు గంధమాదనుని విశ్వకర్మ నలుని అగ్నిదేవుడు నీలుని అశ్వనీ దేవతలుమైంద ద్వివిదులను వరుణుడు సుషేణుని పర్జన్యుడు శరభుని వాయుదేవుడు హనుమంతుని ఇతరలు పెక్కువేల బలశాలురైన వీరులకు వానరులను, ఎలుగుబంట్లు కొండముచ్చు ఆకారములతో సృష్టించినారు. వారందరు అస్త్రకోవిదులు. వారు ఆకాసమున ఎగురగలరు. పర్వతములను ఛేదింపగలరు,

బ్రహ్మచేపంపబడిన ఒక దివ్య పురుషుడు పాయసభాండముతో హోమము నుండి వచ్చి పాయసభాండమును దశరథుని పట్టపు దేవియైన కౌసల్యకు సగభాగమును మిగిలిన సగముతో సగము సుగుణసంపన్నురాలైన సుమిత్రకు మిగిలిన దానిలో సగము ప్రియురాలైన కైకేయికి ఇచ్చి మిగలిన దానిని మరల సుమిత్ర కిచ్చెను కాలక్రమమున ముగ్గురు రాణులకు పుత్రసంతానము కలిగినది.

కౌసల్యకు శ్రీరాముడు, కైకేయికి భరతుడు, సుమిత్రకు లక్ష్మణ శత్రుఘ్నులు జన్మించిరి.

శ్రీరామ జననము : చైత్ర మాసము, నవమి, పునర్వసు నక్షత్రము, సూర్యుడు అంగారకుడు, బృహస్పతి, శుక్రుడు, శని, తమ ఉచ్ఛ స్థానములగు మేష, మకర కర్కాటక, మీన, రాసులం దుండగా, బృహస్పతి చంద్రునితో కూడియుండగా శ్రీరాముడు కౌసల్యా గర్భమున జన్మించెను.

భరతుని జననము : పుష్యమీ నక్షత్రమున మీన లగ్నమున కైకేయికి భరతుడు జన్మించెను.

లక్ష్మణ, శత్రుఘ్నులు : మధ్యాహ్న వేళయందు, ఆశ్లేషా నక్షత్రమున, కర్కాటకలగ్నమందు సుమిత్రకు లక్ష్మణ, శత్రుఘ్నులు జన్మించిరి.

రాకుమారులు శుక్ల పక్ష చంద్రునివలె దినదిన ప్రవర్థమానులై వెలుగొందుచుండిరి. వారికి వివాహమునకు యుక్త వయస్సు సమీపించుచుండెను.

అట్టి సమయమున ఒకనాడు దశరథుని కడకు విశ్వామిత్రుడు ఏతెంచి తాను తలపెట్టిన యాగ సంరక్షణార్థమై శ్రీరాముని తనతో పంప వలసినదిగా కోరెను. దశరథుడు తన కుల గురువులు వసిష్ఠులవారి ఆదేశానుసారము శ్రీరామునితో లక్ష్మణునిగూడ పంపెను.

విశ్వామిత్రుడు, రామ లక్ష్మణులు ఒకరి వెనుక ఒకరు పయనము సాగించుచు సరయూనది 4దక్షిణ తీరమునకు చేరినారు. విశ్వామిత్రుడు రామునకు సరయూ జలాలతో ఆచమనము చేయించి బల, అతిబల విద్యలుపదేశించెను.

వీనివలన అలసట, దప్పికలుండవు, రూప విపర్యయముండదు. జాగృతి, సుషుప్త్యవస్థలందు రాక్షసులు ఏమియు చేయజాలరు.

ఆ రాత్రి సరయూతీరముననే విశ్రమించిరి. మరునాడు వేకువ వేళలో విశ్వామిత్రుడు రాకొమరులను నిదురలేపెను.

కౌసల్యా సుప్రజా రామ పూర్వాసంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నర శార్దూల కర్తవ్యం దైవమాహ్నికమ్.

విశ్వామిత్రుడు రామ లక్ష్మణులు కాలకృత్యములు పూర్తి చేసుకొని సరయూ గంగా సంగమ ప్రాంతము చేరినారు విశ్వామిత్రుడు అచటనున్న స్థాణు ఆశ్రమమును (కామాశ్రమము) గూర్చి వివరించినాడు

5 కామాశ్రమము (స్థాణుని ఆశ్రమము) పార్వతీ పరమేశ్వరుల ఆశ్రమమున నుండి నపుడు మన్మథుడు ఈశ్వరుని కోపమునకు కారకుడు కాగా, శివుడు తన మూడవ నేత్రముచే మన్మథుని భస్మము చేసినాడు. అందుచే మదను డనంగుడైనాడు. అతడు శరీరము వదలిన ప్రదేశమే అంగ దేశమైనది. ఇదియే స్థాణుని ఆశ్రమము. రాకుమారులు ఆ రాత్రి అచట విశ్రమించి మరునాడు బయలుదేరి 6 తాటికావనమునకు వచ్చినారు, (మలద, కరూశ దేశము)

**తాటికావనము** (మలద. కరూశము)

భయంకరమైన ఈ వన్య ప్రాంతము ఒకప్పుడు సస్య శ్యామలములతో విరాజిల్లుచుండెను. వృత్రాసురుని సంహరించిన ఇంద్రునికి, బ్రహ్మ హత్యా దోషము వలన, అపవిత్రత, ఆకలి ఆవరించినవి. ఈ రెంటిని ఈ ప్రదేశమున వదలి పవిత్రుడైనాడు. ఆ కారణమున ఈ ప్రదేశమును సస్య శ్యామలముగా విరాజిల్లుచు, మలద, కరూశ దేశములుగా ప్రసిద్ధి చెందునట్లు ఇంద్రుడు వరమొసంగెను.

కాలక్రమమున సుకేతుడను యక్షుడు బ్రహ్మ వరమున వేయి ఏనుగుల బలముకల అందమైన పుత్రిక గలిగినది. ఆమె పేరు తాటకి. సుకేతుడు ఆమెను సునందునకిచ్చి వివాహము చేసెను. వారికి మారీచుడను సుతుడు కలిగెను.

కారణాంతరములు వలన అగస్త్య మహర్షి సుందుని చంప వలసి వచ్చినది. ఆ కారణముగా తాటక మారీచులు అగస్త్యుని సంహ

రింప వెడలినారు. అగస్త్యుడు వారిని, "రాక్షసులై పోవుదురు గాక" యని శపించెను. అప్పటినుండి ఈప్రాంతమును తాటకి నాశనము చేయ నారంభించెను.

### తాటక సంహారము

విశ్వామిత్ర, రామ లక్ష్మణుల మీదికి తాటకి వచ్చుచుండగా విశ్వామిత్రుని ఆదేశానుసారము రాముడు తాటకిని వధించెను.

(25-14, 16, 16, 17, 18)

### అస్త్రదానము

మరునాటి ఉదయమున కాలకృత్యానంతరము మహర్షి రామునకు అస్త్ర మంత్రముపదేశించి అస్త్ర ప్రదానము చేసినాడు, వాని ఉప సంహారమునుగూడ ఉపదేశించినాడు. (28-4 నుండి 10 వరకు)

విశ్వామిత్రుడు రామ లక్ష్మణులతో మరల ప్రయాణము సాగించి సిద్ధాశ్రమము చేరినారు.

### (7) సిద్ధాశ్రమము - యాగ రక్షణ

విశ్వామిత్రుడు రామునకు ఈ ఆశ్రమ విశేషములను వివరించి నాడు. విష్ణుదేవుడిచట పెక్కు సంవత్సరములు తపస్సు చేసెను. కాశ్యపుడు తపస్సుచేసి సిద్ధిపొందిన ప్రదేశము గనుక దీనిని సిద్ధాశ్రమ మను పేరు వచ్చినది. కాలక్రమమున విశ్వామిత్రుని స్థావరమైనది.

(29-22)

మరునాటి ఉదయమున రామ లక్ష్మణులు కాలకృత్యములు తీర్చుకొని తమ కార్యనిర్వహణ వివరములు తెలుసుకొనుటకు విశ్వామిత్రుని సన్నిధికి వచ్చిరి. మహర్షి యజ్ఞ కార్యముకొరకు మౌన దీక్షలో నుండుటచే, అచటి మునులు, "మీరు ఆరు రాత్రులు ఈ యాగమును రక్షింపవలయునని" రామ లక్ష్మణులకు తెలిపిరి. రామ లక్ష్మణాలు అహోరాత్రులు యాగ రక్షణలో నిమగ్నులై యుండిరి, ఆరవనాడు

మారీచ సుభాహులు వచ్చి రక్తము కురిపించినారు. అగ్నేయాస్త్రముతో సుబాహుని వధించినాడు. మానవాస్త్రమును మారీచునిపై ప్రయోగింపగా మారీచుడు నూరు యోజనముల దూరమున సముద్రములో పడినాడు. మిగిలిన రాక్షసులపై వాయువ్యాస్త్రము ప్రయోగించినాడు. రాక్షసుల బారినుండి తప్పింపబడి యాగము నిర్విఘ్నముగా సమాప్తియైనది.

మరునాడు విశ్వామిత్రుడు మునులతోను, రామలక్ష్మణుల తోను మిథిలకు బయలుదేరినారు. అచట జనకుడు చేయు యజ్ఞమునకు పోవలసి యున్నది. జనకుని ఇంటనుండు శివ ధనుస్సును రామ లక్ష్మణులు తప్పక చూడవలసి యున్నది.

సూర్యాస్త సమయమునకు (8) శోణానదీ తీరమునకు చేరి ఆ రాత్రి అచట విశ్రమించారు.

మరునాడుదయమున కాలకృత్యములు ముగిసిన అనంతరము విశ్వామిత్రుడు, తాము విశ్రమించిన ప్రదేశము అయిదు పర్వతముల నడుమగల వసు మహారాజు రాజ్యమనియు చెప్పి అతని వృత్తాంతమును గూడ రామ లక్ష్మణులకు వివరించెను. ఆ రాత్రి అచటనే విశ్రమించారు

మరునాడుదయముననే కాలకృత్యములనంతరము అందరు కొంత దూరము ప్రయాణించి (9)గంగా తీరమునకు చేరినారు. అచట స్నానాదులాచరించి భోజనానంతరము రాముడు గంగనుగూర్చి వివరము అడుగగా, విశ్వామిత్రుడు గంగావతరణ విశేషములు వివరించినాడు.

ఆ రాత్రి అచటనే విశ్రమించినారు. మరునాడు కాలకృత్యములు దీర్చుకొని గంగను దాటి (10)విశాలనగరము చేరినారు. విశాల నగరమును గూర్చి రాముడు అడుగగా విశ్వామిత్రుడు ఆ నగర వృత్తాంత మును చెప్పినాడు.

ఆ రాత్రి అచటనే విశ్రమించారు. ఉదయాత్పూర్వమే నిదుర లేచి మిథిలకు బయలుదేరినారు. మిథిలను సమీపించు చుండగా, శ్రీరాముడు అందమైనదియు, నిర్మానుష్యమైనదియునైన ఒక ఆశ్రమ

మును చూచినాడు. అది గౌతమ, అహల్యల ఆశ్రమమని తెలిసికొని వారి వృత్తాంతమును విశ్వామిత్రుడు చెప్పగా విన్నాడు.

విశ్వామిత్రునితో రాముడు ఆశ్రమములోనికి ప్రవేశించినాడు రాముడు ఆశ్రమములోనికి అడుగిడగానే అహల్యకు శాపవిమోచనము కలిగినది. (తా-47-16) గౌతముడుగూడ అచటికి వచ్చినాడు. అహల్యా గౌతములు కలుసుకొన్నారు. శ్రీరాముని పూజించినారు. తరువాత విశ్వామిత్రుడు రామ లక్ష్మణులను వెంటబెట్టుకొని గౌతమాశ్రమమునకు ఈశాన్య దిక్కుగాపోయి మిథిలలో జనకుడుచేయు యాగ ప్రదేశమునకు చేరినారు.

జనకుడు తన పురోహితుడైన శతానందుల వారితోవచ్చి విశ్వామిత్రుని పూజించి, తాను నిర్వహించుచున్న యజ్ఞ వివరములను చెప్పెను. అటుపైన మహర్షితో వచ్చిన రాకుమారులను గురించి విశ్వామిత్రుడు చెప్పగా జనకుడు విన్నాడు రామ లక్ష్మణులు దశరథ చక్రవర్తి కుమారులనియు శివ ధనుస్సును చూడగోరినారయు విశ్వామిత్రుడు చెప్పెను. శ్రీరాముడు ఆ ధనుస్సును ఎక్కుపెట్టినచో తన కుమార్తెయైన సీతను రామునకిచ్చి వివాహము జరిపింతునని జనకుడు విశ్వామిత్రునకు చెప్పెను.

వేలాది జనులు తిలకించుచుండగా శివ ధనుస్సును శ్రీరాముడు రెండు ముక్కలుగా విరచినాడు. జనకుడు తన నిర్ణయ ప్రకారము సీతను రామునకిచ్చి వివాహము చేయ నిశ్చయించెను.

విశ్వామిత్రుడు, శతానందుల వారి ఆమోదముతో జనకుడు దశరథుని కిదూతలతో ఆహ్వానము పంపినాడు.

దశరథుడు తన గురువులు వశిష్ఠ, వామదేవులతోను బంధుమిత్ర సపరివారముతో బయలుదేరి మిథిలకు వచ్చినాడు.

ఇక్షుమతీ తీరమునను౦డు సాంకల్య పట్టణము నందుగల జనకుని సోదరుడు కుశధ్వజుడుగూడ వచ్చినాడు.

విశ్వామిత్రుని అనుమతితో వసిష్ఠులవారు దశరథుని వంశ వృక్షమును వివరించినారు.

సీతారామ కళ్యాణమునకు శుభఘడియలు దగ్గర పడినవి. సర్వాలంకారములతో శోభిల్లుచున్న వధువు సీతాదేవిని, జనకుడు శ్రీరాముని ఎదుటకు తోడ్కొనివచ్చి, "రామా! నా కుమారి సీతను నీకిచ్చుచున్నాను నీపాణితో పరిగ్రహింపుము ఈమె నీ సహ ధర్మచారిణి. నిన్ను నీడవలె. అనుసరించి యుండును." అని రామునకు కన్యాదానము చేసెను.

ఇయం సీతా మమ సుతా సహ ధర్మచరీ తవ
ప్రతీచ్ఛ చైనాం భద్రంతే పాణిం గృహ్ణీష్వ పాణినా. (73-26)
పతివ్రతా మహాభాగా ఛాయేవానుగతా సదా. బాల (73-27)

ఈ శుభ వేళలో లక్ష్మణునకు ఊర్మిళను, భరతునకు మాండవిని శత్రుఘ్నునకు శృతకీర్తిని ఇచ్చి జనకుడు వివాహము జరిపించినాడు

విశ్వామిత్రుడు దశరథుని నలుగురు కొడుకులను. కోడళ్లను ఆశీర్వదించి, జనకుని వద్దను, దశరథుని వద్దను వీడ్కోలు పొంది హిమవత్పర్వతములకు వెడలినాడు.

దశరథుడు తన కొడుకులతోను కోడండ్రతోను, బంధుమిత్ర సపరివారముగా అయోధ్యకు బయలుదేరినాడు.

పరశురాముడు

మార్గమధ్యమున పరశురాముడు ఎదురైనాడు, వసిష్ఠాదులు పరశురామునికి అర్ఘ్యపాద్యాదులు అర్పించి పూజించినారు. అటుపైన పరశురాముడు తన తండ్రి తనకిచ్చిన ధనుస్సును రామునకు చూపి "నీవు శివ ధనుస్సును విరచినావట, ఈ ధనుస్సును ఎక్కుపెట్టిన పిదప నీతో ద్వంద్వ యుద్ధము చేయవలయునని చెప్పెను. శ్రీరాముడు పరశురాముని ధనుస్సును గ్రహించి గర్వ భంగమునుచేసెను. పరశురామునికి పరాభవమైనది పిదప పరశురాముడు మహేంద్రగిరికి వెడలినాడు,

బాల కాండము సంపూర్ణము,


శుభమసు. జై శ్రీరామ్.

# శ్రీరామ పథము

శ్రీమద్వాల్మీకి రామాయణము

3 (2) **బాలకాండము**

విశ్వామిత్రమహర్షి రామలక్ష్మణులు మిథిలకు




## బాలకాండము

1) అయోధ్య
2) కోసల
3) సరయూనది
3ఎ) మానస సరోవరము
4) విశ్రమస్థానము : విశ్వామిత్రుడు శ్రీరావమునికి బల, అతిబల విద్యలుపదేశించిన ప్రదేశము.
5) కావమాశ్రవమము : సరయూ–గంగా సంగమం.
6) తాటకావనవము (వమలద, కరూశదేశములు.)
7) సిద్ధాశ్రమము
8) విశ్రవమస్థానవము : శోణానది తీరము
9) విశ్రమస్థానము గంగా (జాహ్నవి) తీరము
10) విశాలనగరము
11) గౌతమాశ్రమము
12) మిథిల

## బాలకాండము విశేషములు

1అయోధ్య : ఉత్తర్ ప్రదేశములో నున్నది. 26·-48·(N) ఉ. అక్షాంశము. 820-14'(E) తూ. రేఖాంశము. సమీప నగరము ఫైజాబాద్ 26·-47'(N) 82·-12(E) (ఔడ్‌కు అయోధ్య పూర్వపు రాజధాని. సరయూనదికి దక్షిణపు గట్టున వున్నది. కోసల (ఉత్తరము) ఔడ్. కోసల (దక్షిణము) ఛ్ఛటీస్‌ఘూర్హ్ (Chattisgarh)

Ref : India in the Ramayana Age Appendix A, Place Names in the Ramayana. S. N. Vyas. Page 325.

3కోసల దేశము :

కోసల దేశపు చుట్టుకొలత 6000 'లీ'లు కాని, (చైనా 'దూర'కొల మానము) 1000 మైళ్ళు కాని ఉండవచ్చునని హ్యూన్‌త్సాంగ్ యొక్క అంచనా. దాని సరిహద్దు ప్రాంతములకు పేర్లు ఇవ్వబడలేదు, కాని తీర్థ యాత్రికుని మార్గముననుసరించి కోసల సరిహద్దులు ఈ విధముగా నుండునని మనకు తెలియుచున్నది.

ఉత్తరమున ఉజ్జయిని, పడమర మహారాష్ట్రము, తూర్పున ఒరిస్సా. దక్షిణమున ఆంధ్ర, కళింగ దేశములు సరిహద్దు ప్రాంతములు కాబట్టి. ఈ రాజ్యము తపతి నదిపైనుండు బర్హన్‌పూర్, గోదావరిపై నుండు నాన్‌ధేడ్. ఛాటిస్‌ఘర్‌లోని రత్నపూర్, మరియు మహానది పుట్టుక స్థానమునగల నవాగడావరకు విస్తరించి యున్నది. ఈప్రదేశము సుమారు 1000 మైళ్ళకన్న ఎక్కువగా వుండవచ్చును.

— The Ancient Geography of India. I-Alexender Cunningham Major General-Royal Engineers-Bengal, Retired

3 సరయూనది జన్మ స్థానము, కైలాస పర్వతమునందు బ్రహ్మ మానస సంకల్పమున నిర్మితమైన మానస సరోవరము .

సరయూ నదికి గాగ్రా (Ghagra) ; Ref Page 329. India in the Ramayana Age - Apprendit A, Places names in the Ramayana.

— Dr. S. N. Vyas.

3(3) విశేషాంశములు

(11)గౌతమాశ్రమము (అహల్యస్థాన) అహియారి గ్రామములోనున్నది. తిర్‌పాట్‌లోని జనక్‌పూర్‌నకు నైఋతి దిశగా 24 మైళ్ళ దూరములో పర్గనాజారైల్ (Parganajarail) దగ్గర ఉన్నది.

Ref : India in the Ramayana Age.
Page 326.

(12)మిథిల : కన్నింగ్‌హాం ప్రకారము ప్రస్తుత జనకపూర్. ఇది నేపాల్ సరిహద్దు లోపలగల ఒక చిన్న పట్టణము. మంజపూర్, దర్భాంగ జిల్లాలు కలియు ప్రదేశము దీనికి ఉత్తరముగా నున్నది. పాట్నాకు ఈశాన్యమున 80 మైళ్ళ దూరమున ఉన్నది. అయోధ్యకు తూర్పున 200 మైళ్ళ దూరముననుం, విశాలకు (బిసార్) 65 మైళ్ల దూరములోను, దర్భాంగకు 40 మైళ్ల దూరములోను ఉన్నది.

(S. N. మజూందార్ ఎడిట్ చేసిన కన్నింగ్‌హాం యొక్క ఇండియా ప్రాచీన భూగోళము. (Ancient Geography of India and (Page 444 (Map)

దర్భాంగ - 26°-10' (N) : 85°-57' (E)

(A) Ref : India in Ramayana Age.
Pages 328, 330. Page 101.

కౌసల్య : భానుమంతుని కుమార్తె ఆమెను దశరథునికి ఇవ్వవలయునని భానుమంతుడు నిశ్చయించెను. ఇంతలో రావణునికి కౌసల్య యందుద్భవించు కుమారుడు, రావణుని మరణమునకు కారణభూతుడగునని తెలిసి ఆమెను సంహరించ తలచెను. కాని నారదుని ఉపదేశము ననుసరించి, స్త్రీహత్య మహా పాపమని గ్రహించి, ఆ ప్రయత్నమును ఉపసంహరించు కొనెను.

కైకేయి :- కేకయరాజు కుమారిత. దశరథుని భార్య ఈమె దవళాంసమను ముని వలన రాక్షస మాయలకు ప్రతీకారము చేయుట నేర్చుకొనెను.

శంబ రాసురుతో యుద్ధము చేయుచున్న దశరథుడు వెళ్లుచుండగా, ఈమెయు అతనితో వెళ్ళెను. యుద్ధము నందు రాక్షసులు చేయు మాయలకు ఈమె ప్రతీకారము చేయుచుండెను. కైకేయి చేసిన యుపకారము నకు సంప్రీతుడై రెండు వరముల నిచ్చెను

పూర్వగాలహరి పుట 121

జనకుడు :- (పుట 166.పూ.రా) జనకుడు (సీరధ్వజుడు) మిథిల యొక్క రాజు హ్రస్వరామముని కుమారుడు కుశధ్వజుడీతని సోదరడు

పరశురాముని చేతిలోని ధనుస్సును గూర్చి వివరణ దవ్యదనువులు పరశురాముడు శ్రీరామునికి దివ్యధనువుల గూర్చి చెప్పిన వివరణ.

(రామాయణము-ఉపశ్రీ) పుట, 14

ఓరామా ఇవి రెండు ధనువులు. ఒకటి త్రిపురాంతకుడికి మరోటి మురాంతకుడికి యిచ్చాడు విశ్వకర్మ. అందులో శివ ధనుస్సు నీచేతిలో విరిగినిది. ఇది వైష్ణవ ధనువు శివధనువు దేవరాతుని జనకు నియింటవున్నది. ఇది మాతాత ఋచీకుల వారినుంచి మాకువచ్చినది. దీనితో సర్వక్షత్రమండలాన్ని నిర్జించి, ప్రశాంతంగా మహేంద్రగిరి మీద తపస్సు చేసుకుంటున్న నాకు శివచాప భంగవార్త తెలిసింది వచ్చాను. ఇదిగో ఈ ధనుస్సుచే బాణని శర సంధానంచెయ్యి చెయ్య గలిగితె నీ సీరత్వాన్ని మెచ్చి నీతో ద్వంద యుద్ధము చేస్తాను. అన్నాడు

## అయోధ్యా కాండ వంశి

శ్రీరామచంద్రుడు సీతాదేవి సమేతముగా ఆనందముగా అయోధ్యలో కాలము గడుపుచుండెను. కేకయ రాజధానియగు గిరివ్రజమున భరతుడు తన మేనమామ గారింట సుఖముగా ఉన్నాడు (II-1-1)

దశరథునికి వృద్ధాప్యము సమీపించుచున్నందున తాను జీవించి యుండగనే యువ రాజ్యాభిషేకము చేయవలెనని నిశ్చయించెను.

సామంతులను, పురప్రముఖులను జానపదులను ఆహ్వానించి తన నిర్ణయమును వారికి తెలిపి వారి అంగీకారముతో రామునికి యువ రాజ్య పట్టాభిషేకమునకు తగిన ఏర్పాట్లుచేయ నిశ్చయించినాడు దశరథుడు నిర్ణయించిన పట్టాభిషేకము జరుగవలసిన పుష్యమీ నక్షత్ర ఘడియలు సమీపించుటకు ఒక్క దినము మాత్రమేయున్నది. అశు భఘడియలలో రాముని పట్టాభిషేకము జరిపించుటకు తహ తహలాడు చున్న దశరథుడు రామునితో రామా భరతుని రాకకై వేచి యుండుటకు సమయములేదు. అదియును గాక మానవుల బుద్ధి అతి చంచలము కావున అలసింపక ఉపవాసాదివ్రత నియము లాచరించుటకు ప్రక్ర మింపుమని చెప్పెను.

రామునికి యువరాజ్య పట్టాభిషేకమును చేయుటలో దశరథుడు తన పురోహితుడు వసిష్ఠులవారితో సంప్రదించకనే ప్రజల అంగీకారము మాత్రము పొందినాడు కేకయ రాజునకు గాని జనక మహారాజునకు గాని ఆహ్వానములు పంపలేదు, దశరథుడు ఇంత సాహసించుటలో కొంత రహస్యమున్నది. అదివసిష్ఠుల వారికి తెలియును. తననిర్ణయము వసిష్ఠుల వారికి తెలిసిన ఏమి విఘ్నము కలుగునో యని ఇంత సాహ సించి నాడు,

కైకేయిని పెండ్లాడు నాడు కైకేయికి జన్మించు పుత్రునకే రాజ్య పట్టాభిషెకము చెసెదనని వాగ్దానము చేసినాడు. కాని ఇటు రామునిపై అవధులు లేని వాత్సల్యమున్నందున జ్యేష్టుడైన రాముడే పట్టాభిషేకమున కర్హుడని భావించిన దశరథుడు ఇట్టి నిర్ణయమును తీసుకొనెను,

శ్రీరాముని యౌవరాజ్యపట్టాభిషేకమును వైభవోపేతముగ జరుపుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి,

ఈ విషయమును తెలుసుకొన్న కైకేయి యొక్క అంతరంగిక దాసి మంథర కైకేయిని సమీపించి దేవి రామునకు పట్టాభిషేకమునకు ఏర్పాట్లు జరుగుచున్నవి. మహారాజుగారు నీకు ఇది వరలు ఇచ్చిన

రెండు వరములు ఇప్పుడు కోరుకొనుము అని బోధించినది. తన కుమారుని కన్న ఎక్కువ ప్రేమగా చూచుకొనుచున్న కైకేయి నిర్మల హృదయము లో మంథర బోధన ప్రభావము అసూయ స్వార్థము చోటుచేసుకొన్నవి. తత్ఫలితముగా భరతునికి పట్టాభిషేకము చేయుట. రాముడు జటావల్కములను ధరించి పదు నాలుగు సంవత్సరములు అరణ్యవాసముచేయుట అను రెండు వరము దశరథుడు మహ హృదయ భారముతో కైకేయికి ప్రసాదింప వలసి వచ్చినది,

కైకేయి తన రెండు వరముల గూర్చి రామునకు తెలిపినది అందులకు రాముడు, అమ్మా ఇట్టినీ నిర్ణయము-లను వరము ల రూపముస తంత్రగారి నడుగవలయునా? నా స్వభావమును నీవు అర్థము చేసుకొనలేక పోతివి, నాతో నీవు స్వయముగా తెలిపియుండిన నేను కాదని యందునా? నీ అభీష్ట ప్రకారమే తమ్ముడు భరతునికి పట్టాభిషేకము జరుగచున్నాను అని ప్రశాంత వదనముతో పలికినాడు 19-38

లక్ష్మణుడా గ్రహించినాడు, కాని రాముని హిత వాక్యముల వలన కొంత ఉపశమనము కలిగినది.

శ్రీరాముడు జరిగిన విషయములన్నియు సీతాదేవితో సవివరముగ చెప్పెను. సీతాదేవి శ్రీరాము నితో తామకూడ అరణ్యము నకు వచ్చుట ధర్మము అని చెప్పెను. శ్రీరాముడు సీతను తనతల్లివు కౌసల్య వద్దఉండమని ఎంత చెప్పినను సీతమ్మ, సహధర్మచారిణిగా, తాను నీడవలె శ్రీరాముని అనుసరించ వలెనని పట్టు బట్టినది ఇందులకు శ్రీరాముడు అంగీ రించెను.

సుమంత్రుడు రథసారధిగా సీతారామ లక్ష్మణులు అరణ్య వాసమునకు బయలుదేరిరి. అయోధ్య ప్రజానీకము శ్రీరాముని పైనున్న ప్రేమాను రాగములతో రథమును వెంబడించిరి. ఈ విధముగా అందరు ఆ రాత్రి తమసానతీరము చేరిరి,

సీతారామ లక్ష్మణులు గంగాతీరమున గల శృంగి బేరపురము

దగ్గరకు వచ్చినారు. ఆ ప్రదేశము నిషాదరాజ్యము లోనిది. శ్రీరాముని ప్రాణమిత్రుడగు గుహుడు ఆ రాజ్యమునకు రాజు. రాముని రాక తెలియగనే గుహుడు సంతోషముతో తన పరివారముతో వచ్చి స్వాగతమిచ్చినాడు. ఆ రాత్రి అచట గడపినారు.

మరునాటి ఉదయంన సీతారామలక్ష్మణులు గుహుని సహాయముతో గంగను దాటినారు. నావ గంగానది మధ్యకు చేరినపుడు, సీతాదేవి తాము అరణ్యవాసము గడిపి క్షేమముగా తిరిగి రావలెనని ఆశీర్వదింపుమని గంగను ప్రార్థించినది.

గంగానదికి దక్షిణ తీరమునకు చేరిన నావదిగి సీతారామలక్ష్మణులు నడచిపోవుచు వత్సదేశమునకు చేరినారు.

మరునాడు ఉదయమున ప్రయాణము సాగించుచు. గంగాయమున సంగమ ప్రదేశమున నుండు భరద్వాజా శ్రమము చేరుకొన్నారు.

## భరద్వాజాశ్రమము

సీతారామ లక్ష్మణులు భరద్వాజాశ్రమమునకు వచ్చి తోడనే భరద్వాజమునికి నమస్కరించినారు. భరద్వాజుడు వారిని స్వాగతము పలికి సత్కరించినాడు శ్రీరాము నివన వాసకాలమంతయు తన ఆశ్రమములోనే గడుపవలసినదిగా కోరెను. కాని ఆ ప్రదేశము జనపదములకు సమీపముగానున్న దనియు తమకు మరియొక్క ప్రదేశము చూప వలెననియు రాముడు భరద్వాజమునిని కోరెను.

భరద్వాజుడు శ్రీరామునికి చిత్రకూటము అనువైన ప్రదేశమని సూచించెను.

సీతారామలక్ష్మణులు చిత్రకూటమునకుపోవు మార్గ మధ్యమున వాల్మీకి ఆశ్రమమునకు వెడలి మహర్షిని సందర్శించి వారి ఆశీస్సులు పొందిరి మునిసలహామేరకు సీతారామలక్ష్మణులు చిత్రకూటమున మాల్యవతీ నదీ తీరమున నివాసమేర్పరచుకొనిరి.

అయోధ్యకు ప్రయాణమైన సుమంత్రుడు మూడవనాటి సాయంకాలమునకు అయోధ్యకు చేరినాడు. తరువాత సుమంత్రుడు, అయోధ్యవాసులకు, దశరథునికి, ఆయన పత్నులకు రాముని క్షేమములు తెలిపినాడు. దశరథుడు సీతారామలక్ష్మణుల క్షేమములను మరల మరల సుమంత్రుని అడిగి తెలుసుకొన్నాడు. మిక్కిలి దుఃఖితుడైన దశరథుడు మూర్ఛిల్లినాడు. తదుపరి దశరథుడు పుత్రశోకముతో మరణించెను.

దశరథుడు మరణించిన పిదప మంత్రులు, పురోహితులు సమావేశమై వసిష్ఠుని సలహాప్రకారము, మేనమామగారింట నుండిన భరతునికి దూతల ద్వారా వర్తమానము పంపినారు.

దూతలు అయోధ్యనుండి బయలుదేరి హస్తినాపుర సమీపమున గంగానదిని దాటి, కురుజాంగల దేశముగుండా నడచి పాంచాల దేశము చేరి, అచటనుండి పడమటి దిక్కుగా పోయి, శరదండానదిని దాటి, సత్యోపయాచనమును పుణ్యవృక్షమునకు ప్రదక్షిణము నమస్కారము చేసి కుళింగపట్టణము చేరినారు. అచటినుండి బయలుదేరి ఇక్షుమతీ నదిని దాటి కేకయ రాజధానియగు గిరివ్రజమునకు రాత్రిసమయము నకు చేరినారు, వసిష్ఠుని ఆజ్ఞ మేరకు భరతుడు శత్రుఘ్నునితో అయోధ్యకు చేరెను.

అయోధ్యలో భరతుడు జరిగిన అన్ని విషయములు తెలుసు కొని చాల దుఃఖించెను. తనతల్లి అధర్మమునకు పాల్పడినదని ఆమెను నిందించెను. శ్రీరాముని అయోధ్యకు పిల్చుకొని వచ్చి పట్టాభిషేకము చేయుటకు నిశ్చయించినాడు. శ్రీరాముని పిలుచుకొని వచ్చుటకు సైన్యము తోను, తల్లులతోను, మంత్రి, సామంతులతోను, వసిష్ఠులవారితో వనమునకు బయలుదేరెను.

భరతుడు సైన్యసమేతుడై వచ్చుటవలన, భరతునికి శ్రీరాముని యెడల దురుద్దేశ్యము ఉండవచ్చునని గుహుడు సంశయించినాడు. కాని భరతుని కలుసుకొన్న తరువాత అతనికి అట్టి దురుద్దేశ్యము లేదన్న

గ్రహించి వారినందరిని స్నేహపూర్వకముగా గంగానదిని దాటించినాడు. వారు భరద్వాజాశ్రమము చేరినారు. భరద్వాజుని వలన సీతారామ లక్ష్మణుల ప్రయాణమార్గముకు తెలుసుకొన్నాడు. ఆమేరకు ప్రయాణించి సీతారామలక్ష్మణులను సమీపించుచుండగా, లక్ష్మణునికి రథ గజ, తురగ, పదాతుల శబ్దము విని చెట్టుపైకి ఎక్కి చూసెను. ఆ వచ్చుచున్న వారు భరతాదులని తెలుసుకొని, దీనిలో ఏదో అపాయమున్నదని శ్రీరామునితో క్రోధపరవశుడై చెప్పెను. శ్రీరాముడు లక్ష్మణునితో విభేదించి భరతాదుల రాక కొరకు నిరీక్షించెను.

శ్రీరాముడు వసిష్ఠులవారికి పాదాభివందనము చేసినాడు. భరతుడు శ్రీరాముని అయోధ్యకు వచ్చి రాజ్యమును స్వీకరింపుమని ప్రార్థించెను. భరతుడు ఎన్ని విధముల బ్రతిమాలినను రాముడు తన ధర్మపథమును తప్పలేదు, రాజ్యమును స్వీకరించుటకు నిరాకరించెను.

రాముడు తన వనవాసకాలము పూర్తిచేసి అయోధ్యకువచ్చి రాజ్యము పాలించెదనని చెప్పినాడు. రామభరత సమాగమము వీక్షించుచున్న ఋషి పుంగవులు గూడ భరతుని జూచి, "భరతా! నీతండ్రి స్వర్గమముననే యుండుట కిష్టపడుదవేని, రాముని మాట నంగీకరింపుము అని చెప్పిరి. ఋషుల మాటలకు రాముడు, భరతుడు సంతసించినారు.

రాముని హితవాక్యములకు సమ్మతించిన భరతుడు, స్వర్ణాలంకృతమైన పాదుకలపై రామునిపాదములుంచుమని ప్రార్థించెను. ఆ పాదుకలే లోకమునకు శుభము చేకూర్చగలవని చెప్పెను. అటులనే రాముడు పాదములుంచిన పాదుకలను భరతునకిచ్చెను.

భరతుడు రామపాదుకలకు నమస్కరించి, "రామా! నీ వనవాసకాలము పదునాలుగు సంవత్సరములు నేను జటాధారినై, నార చీరెలు ధరించి, ఫలాదులను ఆహారముగా తీసుకొనుచు, నీవు మాదుగ నీ పాదుకలకే రాజకార్యములు నివేదించుచు. పట్టణము వెలుపలనే నివసింతును. పదునాలుగు సంవత్సరములు పూర్తియైన మరుసటి

దినమూ నీవురానియెడల నేను అగ్నిప్రవేశము చేయుదును" అని చెప్పెను. రాముడందులకు సమ్మతించినాడు.

భరతుడు రామపాదుకలు తీసుకొని శిరముపై నుంచుకొని శత్రుఘ్నునితోను, తన పరివారముతోను రథముపై పయనించి, అయోధ్య చేరి, పాదుకాపట్టాభిషేకము చేసి తాను నంది గ్రామమున నివసించుచుండెను.

శ్రీరాముడు చిత్రకూటమునుండి వెడలుట

శ్రీరామునికి, భరతుడు, తల్లులు, అయోధ్యప్రజలు మరల మరల జ్ఞాపకమునకు వచ్చుచుండుటచే వేరొకప్రదేశమునకు పయన మైనారు. ఆ సమయమున ఖిన్నవదనులైన ఋషి పుంగవుల చూచి వారి వ్యథకు కారణమడిగినాడు.

"రావణుని తమ్ముడు ఖరుడను రాక్షసుడు ఋషులనందరిని బాధపెట్టుచున్నాడు. కొంతమందిని వధించినాడు." అని చెప్పినారు. రాముడు వారికి అభయప్రదానము చేసెను.

అత్రి మహాముని ఆశ్రమము

చిత్రకూటము నుండి సీతారామలక్ష్మణులు అత్రి మహాముని ఆశ్రమమునకు వెళ్ళినారు. మహర్షికి నమస్కరించినారు.

అత్రి, అనసూయలు సీతారాములను సత్కరించినారు.

అనసూయ సీతకు ఎన్నడు వాడని పుష్పమాలలు, నిరంతరం కాంతివంతముగ నుండు నగలు, వస్త్రములు, పరిమళగంధములు ఇచ్చినది, సీతాదేవితో స్వీకరించినది. అనసూయ సీత స్వయంవర విశేషములను మరల వినగోరినప్పుడు ఆ వృత్తాంతమును వివరించి చెప్పినది.

మరునాడు వారు ప్రవేశించవలసిన అరణ్యమును గూర్చి మునులు చెప్పసాగినారు. అచట దుష్టస్వభావులైన రాక్షసులు నానా రూపములతో వచ్చి ఋషులను బాధించుచుగుచుండనియు కొన్ని సమ

యములలో వారిని వధించి భక్షింతురనియు, అదియును గాకక్రూర మృగముల వలన సైతము ప్రమాదము వాటిల్లుచుండుననియు రాము నకు చెప్పినారు మహర్షులు ప్రమాద రహితమైన మార్గమును సూచించి నారు


మహర్షులు నడచిన మార్గముననే నడచుడు ఉత్తమ మార్గము అందువలన సత్ఫలము గలుగ గలదు (199-21) అని రాముడు నిశ్చ యించెను,


రాముడు సూర్యుని వలె ప్రకాశించుచు నడచు చుండగా.
ఛాయాదేవి వలె సీతాదేవి రాముని వెంటనడచుచున్నారు. (199-22)

అయోధ్యకాండము సంపూర్ణము.

ఓం శాంతిః

జైశ్రీరామ్




శ్రీరామ పథము
శ్రీమద్వాల్మీకి రామాయణము
అయోధ్య కాండము
NOT TO SCALE
4(2)
శ్రీరాముని వనవాస మార్గము → → →
భరతునికి వర్తమానము అందించుటకు మాతలు అయోధ్య నుండి గిరివ్రజమునకు వెడలిన మార్గము <<<<<<<<<<<
1) అయోధ్య
13) తమసానది
14) శృంగిబేరపురము
15) భరద్వాజాశ్రమము
16) వాల్మీకి ఆశ్రమము
17) చిత్రకూటము
18) హస్తినాపురం
19) కురుజాంగల
20) గిరివ్రజము
21) నందిగ్రామము
22) అతిమహాముని ఆశ్రమము
TONS
GUMTI

# అయోధ్యకాండము
## 4 (3) విశేషాంశములు

కేకయరాజ్యము : బియాస్, సట్లెజ్ నదుల నడుమగల దేశము దశరథుని రాణులలో ఒకరైన కైకేయియొక్క తండ్రి రాజ్యము.

**Source India in the Ramayana Age· Page 327**
**S.N. Vyas**

(జలాల్‌పూర్) (1)గిరివ్రజ (రాజగృహ) పంజాబులోని బియాస్ నది ఉత్తరపు గట్టున ఉన్నది. భరతునియొక్క మాతామహుడును, కేకయ దేశమునకు రాజును అయిన అశ్వపతియొక్క రాజధాని.

**Source Histori city of Ramayana [and Indo Aryan Society in india and cylon Page 39-SCDE**
**M.A.B.L. (I.E.S. Retd.)**

(13) తమసా నది (Toms) : శ్రీరాముడు అయోధ్యను వదలిన తరువాత దాటిన మొదటి నది తమసా ఇది అజంగడ (Azangarh) గుండా ప్రవహించి, బాలియా జిల్లాలో గంగానదిలో కలియుచున్నది.

**Page 329 India in the Ramayana Age**
**Dr. S.N. Vyas**

శ్రీరాముడు వనవాసమునకు బోవుట : శ్రీరాముడు తమసానదిని దాటి (విశ్రమస్థానము) అచటి నుండి దక్షిణముగా 10 మైళ్ల దూరమున నున్న వేదశృతి నదిని దాటినాడు. ఆ తరువాత అచటికి దక్షిణదిశలో 16 మైళ్ల దూరమున నున్న గోమతిని దాటినాడు, అచటి నుండి దక్షిణ దిశలో 22 మైళ్ల దిశలో నున్న స్యందికా (Sai) నదిని దాటినాడు. తరువాత సోరాన చేరి (25 మైళ్లు) అక్కడి నుండి పడమటి దిశగా గ్రాంపూరు దగ్గర గంగాతీరము చేరినాడు.

(Notes on the Map) (14) శృంగిబేరపురము (Sringaurr)
(అలహాబాద్ జిల్లా గెజిటీర్ పుట 300)

శృంగాపూర్ ఒకప్పుడు చాల ప్రాముఖ్యతగల ప్రదేశము. అది నిటారుగా వున్న ఎత్తయిన గుట్టపైన గంగానదికి అభిముఖంగా నిర్మింపబడినది, కాని నదియొక్క ఉధృతవేగమునకు పట్టణములోని ఎక్కువ భాగము శిథిలమైనది.

ఇచట పెద్ద పెద్ద ఇటుకలచే కప్పబడి వున్న దిబ్బ ప్రాచీన పట్టణమైన శృంగవీరపుర స్థలమిదియే ననుటకు నిలిచిదియున్న. తరువాత 1935 వరదలలో అదృశ్యమైనది.

Foot note on the secetch map in the book Lanka
T .Parama Sri Vayya

శృంగిబేరపురము అలహాబాదు నుండి అయోధ్యకు పోవు రోడ్డులో 20 మైళ్ళు

శృంగిబేరపురము (Srinveerapuram) గంగానది గల ప్రయాగకు 18 మైళ్ళ దూరమున వాయువ్యదిశన నున్నది.

Ref. Page 329 India in the Ramayana S.N. Vyas

15 భరద్వాజాశ్రమము : ప్రయాగ (అలహాబాద్) దగ్గర వున్నది, భరద్వాజుడు సప్తఋషులలో ఒకడు,

India in the Ramayana Page 325 S.N. Vyas
ప్రయాగ కపటి పేజీలో విశేషములున్నవి.

16 వాల్మీకి అశ్రమము : ప్రయాగ నుండి 20మైళ్ళ దూరంలో గంగకు దక్షిణమున తమసా (Toms) నది తీరమున వున్నది.

ఉత్తరకాండము ప్రకారము కాన్పూరునకు 14 మైళ్ళదూరమున వున్నదని చెప్పబడుచున్నది.

India in the Ramayana Age-Page 330

17. చిత్రకూటము : బుందేల్‌ఖండ్‌లో కమటా నాదగిరి ఇది

మందాకిని లేక పయస్వాని అను నదితీరమున నున్నది. శ్రీరాముడు తన వనవాసములో ఇక్కడ గడిపినాడు,

**India in the Ramayana Page 337**

చిత్రకూటము : సీతారామలక్ష్మణులు చిత్రకూటము చేరుటకు ప్రయాగ దగ్గర యమునను దాటి యమునా నది దక్షిణపుఒడ్డు వెంబడి నైఋతి దిశగా పయనించిరి,

మందాకిని : పయస్విని (పైసుని)కి ఉపనది. చిత్రకూట పర్వతమునకు. చిత్రకూట అరణ్యమునకు ఉత్తరపుసరిహద్దు

Historicity of Ramayana and Indo Aryan Socity in India and cylone Page 108 (SCDe. MA, BL (IES Retd.)

చిత్రకూటము భరద్వాజాశ్రమమునకు 2 1/2 యోజనముల దూరము (20 మైళ్లు 1 యోజనమునకు 4 క్రోసులు)

Historicity of Ramayana

21 నంది గ్రామము : అయోధ్యకు తూర్పున ఒక క్రోసు లేక 2 మైళ్ళ దూరమున ఉన్నది, (N.L. Dery ప్రకారము) (ఇండియా సర్వే పటములో) అయోధ్యకు నైఋతి దిశగా చూపబడినది.

Page 109 Historicity

జాద్‌లో వున్నది ఫైజాబాద్‌కు 8 లేక 9 మైళ్ళ దూరములో వున్నది. శ్రీరాముని వనవాసకాలమున భరతుడు ఇచ్చట నివసించెను.

India in the Ramayana Age Page 328 Dr. S.N. Vyas

22. అత్రిమహాముని ఆశ్రమము , ఇది దండకారణ్య సరిహద్దు ప్రాంతములో నున్నది. (రామానుజుని ప్రకారము దండకారణ్యము సాత్పురాపర్వతములకు కృష్ణా నదికి మధ్య ప్రదేశము)

Historicity of Ramayana Page 110 SC. Dr.

(Page 104 to 106 Historicity of Ramayana and Indo Aryan Socity in India and Gylon SC, De. MA, BL. IES Retd.)

ఆధారంగా—

శ్రీరాముడు ప్రవాసమునకు పోవుటయు, దశరథుడు మరణించుటయు జరిగిన అనంతరము (పంజాబులోని) కేకయ నుండి భరత, శత్రుఘ్నులను రప్పించుటకై అయోధ్య నుండి దూతలు పయనించుట

వారు సరయు నదియొక్క ఉపనదియైన మాలిని (చావుకా) దాటినారు. అచటి నుండి వాయువ్య దిశగా పయనించి, ఉత్తర పాంచాలకు చేరినారు, (దీని రాజధాని అహిచ్ఛాత్ర) ఇచట నుండి హస్తినాపురవద్ద గంగను దాటి పశ్చిమ దిశగా, కురుజంగలి అటవీ ప్రాంతముగుండా పయనించినారు, అటనుండి ఉత్తరదిశగా పోయి, కార్నాలోకు పశ్చిమదిశగా వున్న శరదండా నదిని (చౌతాంగ్) దాటి కుళింద పట్టణము సట్లెజ్‌కు సరస్వతికి మధ్యగల ప్రాంతము) గుండా పోయి అటనుండి "అభికాల, తేజోభిభావన అను గ్రామములగుండా పోయి సట్లెజ్ ఉపనదియైన ఇక్షుమతిని దాటినారు. అచట నుండి లూధియానా, జీలెందర్ మధ్యనగల బాహ్లికాస్ అను ప్రదేశముగుండా పయనించి వాయువ్యదిశగా మరలిపోయి సుదామి పర్వతము దగ్గరకు చేరినారు. తరువాత జలంధర్‌కు వాయువ్యదిశగా వున్న విపాసా (బియాస్) నదిని, శాల్మలీని దాటి దాటినారు, తరువాత వాయువ్య దిశగా పోవుచు. అనేక నదులను అరణ్యములను దాటి గిరివ్రజము చేరినారు. కన్నింగ్‌హాం ప్రకారము జలాల్‌పూర్ కేకయ రాజధాని. ibid–21

మాలిని నది : సరయూ నదికి ఉపనది, అపరతాలకు (Beaich) పశ్చిమటిగాను. ప్రణంబ (సీతాపూర్)కు ఉత్తరముగాను ప్రవహించుచున్నది,

ఉత్తరపాంచాలి : ఈ దేశమునకు రాజధాని అహిచ్ఛాత్ర, ఈ ప్రదేశము బిజ్నార్‌కు ఉత్తరము. తూర్పు, దక్షిణము గాను ఉన్నది.

హస్తినాపురము : మవనాకు వాయువ్య దిశలోను మీరట్‌కు 22 మైళ్ళు వాయువ్య దిశలోను ఉన్నది,

కురుజాంగల : అటవీ ప్రాంతము ఢిల్లీకి ఉత్తరముగాను, తానేశ్వరకు దక్షిణముగాను ఉన్నది,

శరదండా నది : (చౌటాంగ్) కార్నాలాకు పడమటగా వున్నది
(See the Survey of India, Punjab map LX VIII-15)

కుళింద పట్టణము : (సట్లెజ్ నదికి సరస్వతికి మధ్యగల ప్రాంతము.
తేజోభిభావన, అభికాల గ్రామములు :

ఇక్షుమతి నది : బహుశా లూధియానాకు ఉత్తరదిశన ప్రవహించుచున్న సట్లెజ్ ఉపనదియై యుండునా!
A LX VIII-17

బాహికస్ లేక బాహ్లికస్ : లూధియానాకు, జలంధర్‌కు మధ్య ప్రాచీన విపాసా ప్రవహించిన ప్రాంతము,
Ibid-18

సుదామ పర్వతము : బాహ్లికస్‌కు వాయువ్య దిశన గల పర్వతము, (జలంధర్‌కు సమీపమున నున్న పర్వతమా!)

విపాసా (బియాస్) నది : జలంధర్‌కు వాయువ్యదిశన వున్నది,

సాల్మలీ నది : రావిగానిదాని ఉపనది అయి వుండునేమో!

గిరివ్రజ : (జలాల్‌పూర్ కేకయ రాజధాని.
Cunning ham Ibid-21)
Pagcs 104to 106 Historicity of Ramayana and Indo Aryan Society in India and cylon S.C. De, M.A , B.L., (IES Retired)

ప్రయాగ : అలహాబాద్ స్టేషను నుండి కాశీకి పోవుపపుడు 2 మైళ్ళ దూరమున వచ్చు మొదటి స్టేషను ప్రయాగ. (పేజీ 302)

సుందర భారత యాత్ర, (త్రివేణి సంగమము)

ప్రయాగ సర్వతీర్థములకు అధిరాజు (తీర్థరాజము) ఇది మూడు భాగములుగా వున్నది,

1. ప్రయాగ : గంగా యమున మధ్య ప్రాంతము.

2, అలర్కపూర్ లేక అరైల్ : యమున పశ్చిమ తీరము,

3. ప్రతిష్ఠాపురము లేక ఝులసి, గంగా దక్షిణతీరమున నున్నది.

పేజీ 306 సుందర భారత యాత్ర.

అ యో ధ్య కా ం డ ము
విశేషాంశములు
సంపూర్ణము



# 5 (1) అరణ్యకాండము

శ్రీరాముడు, సీతాలక్ష్మణ సమేతముగా 23 దండకారణ్యము ప్రవేశించినాడు. అచటి ప్రకృతి చాల హృదయరంజకముగా నున్నది. రాముడు ఒక ఆశ్రమ వాటికను సమీపించినాడు.

జ్ఞానస్వరూపులైన ఋషి పుంగవులు సీతారామలక్ష్మణులకు ఎదురు వచ్చి స్వాగతమిచ్చి ఒక పర్ణశాలలో విడిది ఏర్పాటుచేసి అతిథి సత్కారములు చేసినారు. మునులు వారి కష్టసుఖములు చెప్పుకున్నారు. (1–18)

"రామా! మేము తపోనిష్ఠలో నుండువారము గనుక మారక్షణకు నీవే రక్షకుడవు. నీవే మాకు ప్రభువు." అని రామునికి విన్నవించినారు.

మరునాటి ఉదయమున మునులవద్ద శలవు తీసుకొని సీతారామ లక్ష్మణులు భయంకరమైన అటవిలోకి నడక సాగించారు.

అట్లు వారు అరణ్యములోనికి నడచివెళ్లుచుండగా అతిభయంకర రూపుడైన ఒక రాక్షసుడు వారికి ఎదురైనాడు. రామలక్ష్మణులను చూచి, "మీరు స్త్రీతో అరణ్యమునకు వచ్చుట, మునివేషధారులై యుండుట, ఆయుధములు ధరించియుండుట, మీ ప్రవర్తనము పరస్పర విరుద్ధముగా నున్నవి. ఈమె నా భార్యగా నుండ తగును. నాపేరు విరాధుడు. మీ ఇద్దరిని చంపెదను" అనెను. రాముడు విరాధునితో. "నీవెవ్వడని" అడుగగా, ముందు రామలక్ష్మణు లెక్కడి వారో తెలుపుమని విరాధుడు ఎదురు ప్రశ్న వేసెను. అందులకు రాముడు తన వృత్తాంతమును తెలిపి, విరాధుని తన వృత్తాంతమును తెలుపుమని రాముడు అడిగెను. విరాధుడు "నేను జయుని పుత్రుడను శతహ్రద మా తల్లి. నా పేరు విరాధుడు. నేను ఆయుధములవలన మరణించనని బ్రహ్మవలన వరము పొందియున్నాను. సీతను ఇచటనే వదలి మీరు వెడలిపొండు" అనిచెప్పెను. అందులకు రాముడు ఉగ్రుడై

విరాధునిపైకి బాణములు వేసెను. సీతాదేవిని క్రింద వదలి విరాధుడు శూలము తీసుకొని రామలక్ష్మణులపైకి పోయినాడు. రాముడు బాణములు వేసి, ఆ శూలమును రెండు తునియలు గా చేసెను. విరాధుడు అంతటితో ఆగక రామలక్ష్మణులను ఎత్తుకొని అడవిలోనికి పోయినాడు. అచట దూరముగా ఒంటరిగావున్న సీతాదేవి అర్తనాదము విన్న రాముడు, ఆ రాక్షసుని కుడిచేతిని నరుకగా, లక్ష్మణుడు ఎడమ చేతిని నరికినాడు. విరాధుడు క్రిందపడినాడు, రామలక్ష్మణులు వానిని త్రొక్కి ముద్దగా చేసినను చావలేదు. ఈ రాక్షసుడు ఆయుధములచేత చావడు కావున వానిని ఒక గోతిలో పాతిపెట్టుటకు నిశ్చయించినారు. విరాదునికి పూర్వజన్మ స్మృతి వచ్చి తనను క్షమింపుమని వేడుకొనెను

తను తుంబురుడను గంధర్వుడ ననియు, కుబేరుని శాపవశమున రాక్షసుడుగా నైతిననియు చెప్పెను. ఏ దినమున శ్రీరాముడు తనను వధించునో ఆ దినమున శాప విముక్తి కలుగునని చెప్పెను. మరియు రామునితో, "రామా! ఇచటికి ఒకటిన్నర యోజన దూరమున శరభంగ మహాముని ఆశ్రమమున్నది. వారిని సందర్శించిన మీకు శుభము కలుగును" అని చెప్పినాడు. రామలక్ష్మణులు ఆ రాక్షసుని శవమును గోతిలో పెట్టినారు, విరాధుడు స్వర్గస్థుడైనాడు.

సీతారామలక్ష్మణులు అడవిలో ముందుకు సాగిపోయిరి,

24 శరభంగ ఆశ్రమ సమీపమునకు సీతారామలక్ష్మణులు వచ్చినారు. అట్టి సమయమున ఇంద్రుడు, దేవతలతో వచ్చి శరభంగునితో ఏదో రహస్యముగ సంభాషించుచుండెను. శరభంగునితో ఇంద్రుడు మాటలాడుచుండుట రాముడుగమనించి. విషయము తెలుసుకొనుటకు ఆశ్రమమువైపు వచ్చుచుండెను. ఇది మునీంద్రా! రాముడిటువైపు వచ్చుచున్నట్లున్నది. శుభకార్యము పూర్తియగువరకు అతనితో సంభాషించకూడదు, తరువాత దర్శింప వచ్చును." అని చెప్పి స్వర్గమునకు వెళ్ళెను,

సీతారామలక్ష్మణులు శరభంగ ఆశ్రమమునకు వచ్చినారు. "ఋషీంద్రా! ఇపుడు మీ దగ్గరికి వచ్చి వెళ్ళినది ఇంద్రుడే కదా?" అని రాముడు శరభంగుని అడిగినాడు.

ఇంద్రుడు నన్ను బ్రహ్మలోకమునకు తోడ్కొనిపోవుటకై వచ్చినాడు. కాని, మీ దర్శనము చేసుకొనిన తరువాత కార్యము చూసుకొనవచ్చునని తలచినాను అని మునీశ్వరుడు పలికినాడు.

అటుపై ఆ అరణ్యములో సీతారామలక్ష్మణులు నివాసము చేయుటకు అనువైన ప్రదేశమును సూచింపవలసినదిగా రాముడు శరభంగుని కోరెను.

శరభంగుని సలహా మేరకు అచటికి సుతీక్ష్ణమహాముని ఆశ్రమము నకు వెళ్ళినారు.

సీతారామలక్ష్మణులు సుతీక్ష్ణుని ఆశ్రమమునకు వచ్చి ఋషి పుంగవునికి నమస్కరించినారు మునిపుంగవుడు వారిని తనఆశ్రమము నందే నివసింపవలసినదిగా కోరినారు. కాని శ్రీరాముడు కొన్ని కారణములవలన అచట నుండుటకు సమ్మతింపలేదు, అచట నుండి బయలుదేరి పంచాప్సరస సరస్సును తిలకించినాడు. మరల సుతీక్ష్ణ ముని ఆశ్రమమునకు వచ్చినారు. మునీశ్వరుని సూచన మేరకు 26 అగస్త్యభ్రాత ఆశ్రమమునకువెడలి అచటి నుండి 27 అగస్త్యాశ్రమము నకు చేరినారు. అచటి శ్రీరాముడు లక్ష్మణునికి అగస్త్య మహాముని చరిత్రమును, ప్రభావమును వివరించినాడు' అగస్త్య మహాముని సీతారామలక్ష్మణులను సత్కరించి, శ్రీరామునికి విశ్వకర్మచే నిర్మిత మైన విష్ణుధనుస్సును బ్రహ్మదత్తమైన బాణమును, దేవేంద్రుడు ప్రసాదించిన అక్షయ బాణతూణీరమును, ఖడ్గమును రామునకిచ్చి ఆశీర్వదించినాడు. తరువాత వారికి వనవాసము పూర్తి చేసుకొనుటకు అనువైన ప్రదేశము అచటికి ఉత్తరమున రెండు యోజనముల

ప్రాంతమున ఇప్పచెట్లు సమూహముమధ్య ఒక పెద్దవటవృక్షసమీపమున గల పంచవటి 28 యని తెలిపెను.

మహర్షి సూచనమేరకు సీతారాములు పంచవటికి పయనమైరి. మార్గమధ్యమమున అగస్త్యుడు సూచించిన మర్రిచెట్టుమీద దశరథుని సఖుడైన జటాయువు అను గృధ్రరాజమును చూచినారు. జటాయువు శ్రీరామునికి తన వంశచరిత్రనంతయు తెలిపెను. తరువాత జటాయువు పంచవటి చేరి గోదావరి నది సమీపమున చక్కని పర్ణశాల నిర్మించుకొనిరి,

శరదృతువు గడచి హేమంత ఋతువు ప్రవేశించినది. ఒకనాడు సీతారామలక్ష్మణులు పర్ణశాలలో కూర్చుని యున్నపుడు రావణుని చెల్లెలు శూర్పణఖ పర్ణశాల ప్రాంతమునకు వచ్చినది రాముని మోహనాకారము చూచి పరవశించి కామమోహితయైనది, రామ లక్ష్మణుల వేషధారణ వారి ప్రక్కనున్న సీతాదేవిని చూచి. అన్నియు పరస్పర విరుద్ధముగా నున్నవనియు. వారిట్లు వనవాసమునకెందులకు వచ్చిన వివరములు అడిగెను. అందులకు రాముడు శూర్పణఖకు అన్ని వివరము లు తెలిపినాడు. రాముడుగూడ శూర్పణఖను వివరము లడుగగా తాను రావణుని చెల్లెలు శూర్పణఖ యనియు కామరూపిణి యనియు, అరణ్యమున నంచరించుచుందు ననియు, కుంభకర్ణుడు గూడ తన తోబుట్టువనియు చెప్పినది. విభీషణుడను అన్నకూడ కలడనియు. అతనికి రాక్షస గుణము లేవియు లేవనియు చెప్పినది, శూర్పణఖ తనను భార్యగా స్వీకరింపుమని రాముని అర్థించెను. తనకు భార్య ఉన్నదనియు, తన తమ్ముడైన లక్ష్మణుడు అందగాడనియు, ఒంటరివాడనియు, కావున అతని చెంతకు పొమ్మనెను. శూర్పణఖ అటులనే లక్ష్మణుని వద్దకు వచ్చి తనను భార్యగా స్వీకరింపుమని కోరెను. లక్ష్మణుడందులకు సమ్మతింపలేదు. వెంటనే శూర్పణఖ సీతపైకి వెళ్ళినది. అందుల కాగ్రహించిన రాముడు శూర్పణఖను

కురూపిని చేయుమన లక్ష్మణునికి చెప్పగా లక్ష్మణుడు శూర్పణఖ ముక్కు చెవులు కోసివైచినాడు తనకు కలిగినబాధను, తనకు జరిగిన పరాభవమును గూర్చి దుఃఖముతో శూర్పణఖ జనస్థానములోని ఖరునితో చెప్పుకొనెను.

ఖరుడు ఉగ్రుడై, తన సేనా నాయకుడైన దూషణునితోను త్రిశిరునితోను పదునాలుగువేల మంది సైనికులతోను, రామలక్ష్మణుల పైకి యుద్ధమునకు వెడలినారు. సీతాదేవిని గుహలోవుంచి, లక్ష్మణుని గుహవద్ద రక్షకుడుగా నుండుమని, రాముడు తానొక్కడే ఖరదూషణులను త్రిశిరులను పదునాలుగువేల మంది రాక్షసులను సంహరించెను

ఖరదూషణాదుల సంహారానంతరము పర్ణశాలలో సీతారామలక్ష్మణులు ప్రశాంతముగ కాలము గడుపుచుండిరి

రావణాసురుని గూఢచారియైన అకంపనుడు రావణుని కడకేగి జనస్థానము నందుగల రాక్షసుల నందరిని గొప్ప పరాక్రమశాలియైన రాముడొక్కడే హతమార్చినాడని తెలిపినాడు.

ఈ వార్త విన్న రావణుడు కోపోద్రిక్తుడై తానే స్వయముగ వెళ్ళి రాముని వధించుచుటకు పూనుకొనినాడు. రాముని వధించుట అంత సులభము కాదనియు, అతని భార్య సీతాదేవిని అపహరించి తెచ్చినచో భార్యా వియోగదుఃఖవలన, అతడు కొంత బలహీనుడగు ననియు అపుడు రాముని వధించుట సులభమవియు అకంపనుడు రావణునికి సలహా ఇచ్చెను. రావణుడందులకు సమ్మతించెను.

మరునాటి ఉదయమున రావణుడు రథములో బయలుదేరి మార్గమధ్యంలో నున్న మారీచుని ఆశ్రమమునకు వెళ్ళినాడు. మారీచుడు రావణునికి అతిథిమర్యాదలు చేసినాడు. రాముడను వాడు వచ్చి జనస్థానమునందలి 29 రాక్షసుల నందరిని ఖరదూషణాదులతో సహా

హతమార్చినాడనియు, తాను అతని భార్యను అపహరించుకొనిపోదలచి నట్లు మారీచునికి చెప్పినాడు. అందులకు మారీచుని సాయు మర్దించినాడు.

ఇట్టి దుష్కార్యమునకు ఉపక్రమించుట మంచిదికాదనియు రామునితో వైరము రావణుని సర్వనాశనమునకు దారితీయగలదనీయు రాణువనిక బోధింపగా రావణుడు లంకకు తిరిగిపోయెను.

రావణుడు కొలువు దీరియున్నపుడు అచటికి శూర్పణఖ వచ్చినది

"జనస్థానములో వేలమంది రాక్షసులను ఒకటిన్నర ముహూర్త కాలంలో వధించినాడు ఖరుడు గూడ హతమైనాడు ఇంత జరిగినా వీడు ఏమియు తెలిసినట్లులేడు. రాజును దీర్ఘచక్షుడందురు, చారులు లేరా? రాజలక్షణం నీయందొక్కటి కానరాకున్నది. నీవు త్వరలో రాజ్యంను పోగొట్టుకొని నాశనమగుదువని తోచుచున్నది రాజు క్రూరుడు గాను గర్విగాను ఉండిన యెడల ఆపదలో అతనికి తనవారెవ్వరును సాయపడరు. ఆ రాముని భార్య సీత నీకు తగిన భార్య రూపవతి. ఆమెను నీవద్దకు తెమ్ముటకు నేను ప్రయత్నించినపుడు లక్ష్మణుడు నా ముక్కుచెవులను ఖండించినాడు నీవు రామలక్ష్మణులను వధించి సీతను తెచ్చుకొనుము" అని రావణునికి బోధించినది. అంత రావణుడు తిరిగిరి మారీచుని దగ్గరకు వచ్చి, మారీచుని హితబోధను తిరస్కరింపు మారీచుని బంగారు రూపంలోకివెళ్లి సీతాపహరణకు అనుకూల పరిస్థితులు ఏర్పరచవలెనని ఆజ్ఞాపించెను,

మారీచుడు లేడిరూపమున పర్ణశాలచేరుకొనెను, సీతాదేవి బంగారు లేడిని తెచ్చి ఇమ్మని శ్రీరాముని కోరెను, శ్రీరాముడు లక్ష్మణుని పర్ణశాల వద్ద యుండవలసినదిగా తెలిపి. బంగారులేడిని పట్టుకొనుటకు పోయెను. ఆ తరువాత బంగారు లేడిని పట్టుకొనుట అసాధ్యమని శ్రీరాముడు శస్త్రంతో సంహరించెను. మారీచుడు చనిపోవుటకుముందు

"హా సీతా! హా లక్ష్మణా!" అని దిక్కులు పిక్కటిల్లునట్లు కేక వేసెను, ఆ ఆర్తనాదము విన్న సీత, లక్ష్మణునితో, "లక్ష్మణా! మీఅన్న ఆపదలో యున్నట్లున్నది. వెళ్ళి కాపాడుము" అనెను, లక్ష్మణుడు సీతతో, "అమ్మా! ఇది రాక్షసమాయ శ్రీరామునకు ఎటువంటి భయము నులేదు, నేనిక్కడ నుండి వెళ్ళినచో. రాక్షస సంతతులమైన ఈ మహారణ్యము నీకాపదకలుగజేయును అనెను. ఇది విన్న సీత కోపోద్రిక్తమానసురాలై ఆపదలో నున్న అన్నను కాపాడుటకు వెనుదీయు నీవు దురాలోచలో నున్నావు అని నిందించెను. లక్ష్మణుడు తన శీలమును శంకిస్తున్న సీతతో జాగ్రత్తగా నుండుమని హెచ్చరించి వనదేవతల నుద్దేశించి సీతమ్మను కాపాడవలెనని ప్రార్థించి వెడలిపోయెను.

లక్ష్మణుడు వెడలిన పిమ్మట రావణుడు పథకము ప్రకారం సన్యాసి వేషధారియై సీతతో భిక్షార్థియై వచ్చినానని చెప్పెను ఆమె లోపలికి వెళ్ళి బయటకు రాగానే, నిజరూపము ధరించి తాను లంకేశ్వరుడనని తెలిపి సీతాదేవిని ఎడమ చేతితో తల వెంట్రుకలను కుడి చేతితో ఊరువులను పట్టుకొని, అంకమున పెట్టుకొని రథముపై లంకకు ప్రయాణమైనాడు సీతాదేవి రాముని తలచుకొని విలపించుచు అచట వృక్షములను, పర్వతములను, మృగములను, గోదావరి నదిని, తల్లిని, తన దురదృష్టము శ్రీరామునికి, లక్ష్మణునికి తెలుపవలెనని ప్రార్థించెను. పోవు మార్గమున వృక్షముపై నున్న జటాయువును చూచి "జటాయూ! ఈబలవంతుడైనరాక్షసుని ఎదిరించుట నీవలనకాదు కాని, నా అపహరణ వృత్తాంతమును, శ్రీరామునికి. లక్ష్మణునికి తెలుపుము, అని ప్రార్థించెను, కాని జటాయువు తన సమక్షముననే సీత రావణునిచే అపహరింపబడుట చూచి సహింపలేక సీతను రక్షించుటకై రావణునితో యుద్ధమునకు పూనుకొన్నాడు. ఇరువురకును ఘోర యుద్ధం జరిగినది, రావణుని బాణములన్నియు భగ్నపరచి, అతనిని

తన ముక్కుతో, నఖములతో తీవ్రముగ గాయపరచి అతని ధనుస్సును బాణములను, రథమును విరచివేసి అతని సారథిని రథ రక్షకులగు రాక్షసులను సంహరించినాడు, రావణుడు కోపోద్రిక్తుడై జటాయువు రెక్కలను నరికివేసెను, జటాయువు నేల పడెను,

సీతాదేవిని తీసుకొని రావణుడు ఆకాశమార్గమున పోవుచున్నాడు

ఈ విధముగ ఆకాశమార్గమున పోవునపుడు ఒక పర్వతాగ్రమున అయిదుగురు వానరులుండుట సీతాదేవి చూచినది వీరైనా తన దీనావస్థను రామునకు చెప్పగలరను తలంపుతో తన నగలను ఒక ఉత్తరీయముతో మూట గట్టి వారి మధ్య వేసినది,

నదులను, నగములను, నగరములను సరస్సులను దాటి రావణుడు ఆకాశమార్గమున పయనించి సీతాదేవిని లంకకు చేర్చెను

శ్రీరాముడు మాయలేడిని వధించి పర్ణశాలకు తిరిగివచ్చుచుండగా లక్ష్మణుడెదురుపడెను పర్ణశాలలో సీతకనిపించకపోగా రామలక్ష్మణులు దుఃఖితులై అరణ్యములో ముందుకు సాగిరి. మార్గమధ్యమున జటాయువు కనబడి జరిగిన వృత్తాంతమంతయు తెలిపెను. తన తనువు చాలించెను. శ్రీరాముడు జటాయువునకు ఉత్తరక్రియలు చేసెను, తరువాత రామలక్ష్మణులు సీతను వెదకుచు అరణ్యమున ముందుకు సాగిరి.

రామలక్ష్మణులు సీతాన్వేషణలో దండకారణ్యమును దాటి జన స్థానమునకు మూడు క్రోసుల దూరమున నున్న క్రౌంచారణ్యములో మతంగాశ్రమ ప్రదేశమునకు వచ్చినారు. అచట వారికి ఒక గుహ కనబడినది, అచట నున్న అయోముఖి యను రాక్షస స్త్రీ లక్ష్మణుని జట్టుకొని కౌగిలించుకొని తనతో సుఖముగా కాలం గడుపుమని కోరినది

అందులకు లక్ష్మణుడు కోపించి ఆరక్కసి ముక్కు చెవులు కోసివేసెను.

రామలక్ష్మణులు అడవిలో ముందుకు సాగిరి. వారికి కబందుడను రాక్షసుడొకడు కనుపించినాడు. అతనికి తల, మెడలేవు. నోరు మాత్రం కడుపులో నున్నది. కబందుడు ఆహారము కొరకు రామలక్ష్మణులను అడ్డగించి తన బాహువులమధ్యకు తీసుకొన్నాడు. తన నోరు తెరచి రామలక్ష్మణులను మ్రింగపోయినాడు. అంతలో రాముడు వాని కుడి భుజమును, లక్ష్మణుడు ఎడమ భుజమును నరికి వేసినారు. ఆ రాక్షసుడు నేలకూలెను. లక్ష్మణుడు తన వృత్తాంతమూ నుచెప్పినాడు ఆ మాటలు విన్నపుడు కబంధునికి పూర్వ జన్మ స్మృతి కలిగినది. ఇంద్రుడు తనకు చెప్పిన మాటలు స్ఫురణకు వచ్చినవి.

అంత శ్రీరాముడు కబంధుని కోరికమేరకు దహింపగా కబంధుడు అతని నిజస్వరూపము పొంది శ్రీరామునితో "శ్రీరామా! సుగ్రీవుడను వానరవీరుడు, ఋశ్యమూక పర్వతమున నున్నాడు. అతనితో సఖ్యం చేసుకొన్నచో, అతడు నీకు సీతాన్వేషణ కార్యములో జయప్రదంగా సహాయపడగలడు." అనిచెప్పి స్వర్గము నకువెళ్ళెను. (III-73-16 to 20

అచటి నుండి రామలక్ష్మణులు ఋశ్యమూక పర్వతప్రాంతము వైపు ప్రయాణము సాగించినారు. వారు 30 పంపా సరస్సునకువచ్చిరి ఆ సరస్సుకు ముందువైపున ఋశ్యమూక పర్వతమున్నది. ఆ సరస్సు పడమటి తీరమున మతంగాశ్రమమున్నది.

ఆ రాత్రి పర్వతముమీదనే విశ్రమించిరి. మరునాడుమతంగాగాశ్రమము చేరిరి అచట మతంగముని ఆదేశానుసారం శబరి శ్రీరామచంద్రుని దర్శనమునకై అనేక సంవత్సరములు నిరీక్షించు

చుండినది. శ్రీరామలక్ష్మణుల రాకలో వారి నాహ్వానించి అతిథ్యము నిచ్చెను. తాను అగ్నిలో ఆహుతియై జన్మసాఫల్యము పొందెను.
(III-94-32 to 35)

శ్రీరామలక్ష్మణులు 31 ఋశ్యమూక దిశగా వెడలిరి.

అరణ్యకాండము సంపూర్ణము
ఓం శాంతి

## అరణ్యకాండము - విశేషాంశములు

23 దండకారణ్యము - మహారాష్ట్రము. రామాయణ ప్రకారము చిత్రకూటము నుండి గోదావరి దక్షిణమువరకు విస్తరించియున్న ప్రదేశము. ఇందులోని కొంతభాగమునకు జనస్థానమనిపేరు. పరిజెత్ ప్రకారము బుందేల్ ఖండ్‌నుండి కృష్ణానదివరకు గల అరణ్యప్రదేశము.

**India in the Ramayana Age - Appendix A Page 325 – Dr. S.N. Vyas**

జనస్థానము : గోదావరి, కృష్ణా మధ్యగల ప్రాంతము. దండకారణ్యములోని భాగము.

Historicity of Ramayana and Indo Aryan Society in India and cylon Page 40 S.C. De.

24 శరభంగ ఆశ్రమము : ఇది దండకారణ్య సరిహద్దుల నుండి 20 మైళ్లు దూరముకంటె ఎక్కువలేదు.

25 సుతీక్ష్ణాశ్రమము : శరభంగ ఆశ్రమంనకు పడమర దిశగా ఒక పర్వత సమీపమున నున్నది. మందాకిని నదితీరములో నున్నది.

నానక్ నుండి 7 యోజనములు (56 మైళ్ల దూరములో) నున్నది.
**Historicity of Ramayana and Indo-Aryan Socity in india and cylon pages 110, 112**

మారీచుని వధస్థానము ; ఇది సాయిఖేడా అను గ్రామమున కలదు.

సుందర భారత యాత్ర

వింధ్య పర్వతములు ; ఇచట శిలలన్నియు ఏటవాలుగా పరుండినటుల యున్నవి. పూర్వము పెరిగి సూర్యుని మార్గమును నిరోధించెను. అగస్త్యుడు వింధ్యములకుగురువు. అందువలన దేవతలు అతని శరణు వేడిరి. వింధ్యపర్వతములవద్దకు వచ్చిన గురువులు అగస్త్యుల వారికి వింధ్యము సాష్టాంగప్రణామము చేసెను. అగస్త్యుల వారు వింధ్యపర్వతములను ఆశీర్వదించి "నేను తిరిగి వచ్చునంత వరకు నీవీధముగానే ఆనందంతో పడియుండుమని ఆజ్ఞాపించి దక్షిణ పథము నకు వెడలెను.
సుందర భారత యాత్ర – పుట 322

పంచాస్సరస సరస్సు ; (పంచాస్సర తీర్థ) పంచాస్సర తీర్థ ఉనయపూర్ (చోటా నాగపూర్) జిల్లాలో వున్నది.
**India in the Ramayana Age Page 128**

ఈ సరస్సు విశేషము : శ్రీ సీతారామలక్ష్మణులు సుతీక్ష్ణాశ్రమం నుండి బయలుదేరి ఇచటకి వచ్చినపుడు సరస్సు నుండి సంగీతం వారికి వినవచ్చుచుండెను. ధర్మభృతుడను ఋషివలన దాని వృత్తాంతము తెలుసుకొనెను.

మాండకర్ణి యను ఋషి తపోమహిమచే ఆ సరస్సు సృష్టింప బడినది. అందలి నీటియందే యుండి పదివేల సంవత్సరములు

తపస్సు చేసినాడు, తపోభంగమునకై ఇంద్రుడు అయిదుగురు అప్సరసలను పంపినాడు, మాందకర్ణి వారికి లోబడి వారితో కాలము గడుపుచుండుటకై తన తపోమహిమచే ఒక సౌధమునుకూడ నిర్మించు కున్నాడు. ఎల్లపుడు క్రీడలతోను, వినోదములతోను, సంగీతముతోను కాలము గడుపుచుండెను. సరస్సునుండి వచ్చుచున్న ఆ సంగీతము సీతారామలక్ష్మణులు వినిరి.

26 అగస్త్యభ్రాత ఆశ్రమము : సుతీక్ష్ణాశ్రమము నుండి దక్షిణముగా నాలుగు యోజనములు (32 మైళ్ళ దూరములో నున్నది.


27 అగస్త్యుని ఆశ్రమము ; అగస్త్యుని తమ్ముని ఆశ్రమమునకు దక్షిణముగా ఒక యోజన దూరములోనున్నది.

28 పంచవటి (నాసిక్) : గోదావరికి కుడివైపుననున్న గ్రామమే పంచవటి. గోదావరి నది నాసిక్ బస్తీ మధ్య చిన్నకాలువవలె ప్రవహించుచుండును.

నాసిక్ : బొంబాయి - మన్మాడ్ లైనులో నాసిక్ రోడ్డు కలదు. స్టేషన్నుకు సిటికి 51/2 మైళ్లో దూరము గోదావరి తీరమున గల పుణ్యక్షేత్రము. ఇచటనే లక్ష్మణుడు శూర్పణఖ ముక్కుచెవులు కోసిన ప్రదేశము. అందుకే ఈ పట్టణమునకు నాసిక్ అను పేరు వచ్చినది.

గోదావరి పుట్టిన చోటు పంచవటీ దగ్గరనే, ఈ ప్రదేశమున రాముడు, దశరథునికి పిండ ప్రదానము చేసెను. రామఘట్టమును "రామగయ" అనికూడా పిలుతురు. ఇచటనే యొకస్థానమున అయిదు వటవృక్షము లు కలవు. ఇదియే పంచవటి క్షేత్రము.
సుందర భారత యాత్ర పేజీ 118, 119

జటాయువు మోక్షస్థానం. ఈ ప్రదేశమిచటికి, పంచతీర్థంనకు




శ్రీరాముని వనవాస మార్గము → → →

# శ్రీరామ పథము

## శ్రీమద్వాల్మీకి రామాయణము

5 (2) **అరణ్యకాండము**

22) అత్రిమహాముని ఆశ్రమము

23) దండకారణ్యాము

24) శరభంగ ఆశ్రమము

25) సుతీక్ష్ణ ఆశ్రమము

26) అగస్త్యభ్రాత ఆశ్రమము

27) అగస్త్యాశ్రమము

28) పంచవటి

29) జనస్థానము

30) పంపాసరస్సు

31) ఋశ్యమూకము

8 మైళ్ల దూరం మారీచుని వధస్థానం. ఇది సాయిఖేదా అను గ్రామమంన కలదు. ఈ గ్రామం పంచవటికి సమీపంన నున్నది.
సుందర భారత యాత్ర

నైమిశారణ్యము : పూర్వం నైమి ప్రదేశం నేడు "నీమసార" అని పిలువబడుచున్నది. నైమిశం 84 మైళ్ళ చుట్టుకొలతగల క్షేత్రం, దీనిని ప్రదక్షించుటకు ఫాల్గుణబహుళ నెలన ప్రారంభించి చైత్రశుద 15 (పౌర్ణమికి) ముగింతురు.
సుందర భారతయాత్ర పుట 281, 283

మతంగ ఆశ్రమం – మతంగ మహాముని ప్రభావం :

ఆశ్రమంలోని మునులు వయోభారంచేతను ఉపవాసాదులచేత శక్తి వుడిగి స్నానపానాదులకు సుదూరముపోలేకపోయినందున మతంగ మహాముని తన సంకల్ప మాత్రముననే సప్తసముద్రములకు తన ఆశ్రమమునకు రప్పించినాడు వారు స్నానము చేసిన పిదప చెట్లు మీద ఆరవేసిన వస్త్రములు నిరంతరము తడిగానే యున్నవి. పూజకుగాను తెచ్చిన పుష్పములు, పుష్పమాలికలు ఎన్నటికిని వాడి పోకుండా వున్నవి, ఇది అంతయు వారి తపఃప్రభావము.

ఋశ్యమూకం దగ్గర పుట్టినది పంపా సరస్సు. హంపికి ఈశాన్య దిశనగల గొంది కలదు. ఋశ్యమూక పర్వతమునకు 8 మైళ్ళ దూరాన అనె గొంది వున్నది.

అరణ్యకాండం – విశేషాంశములు

సంధర్భపూము

# కిష్కింధ కాండము

శ్రీరామలక్ష్మణులు మతంగ ఆశ్రమము నుండి ఋశ్యమూక పర్వత దిశగా వెడలిరి.

31 ఋశ్యమూక పర్వతముపై నున్న సుగ్రీవుడు, తమ దిశగా వచ్చుట చూచి భయభ్రాంతుడైనాడు వారు ధరించిన జటావల్కలము లను చూచి వాలిచె తనపైకి పంపబడిన వీరులు మారు వేషములతో వచ్చుచున్నారని తలంచెను. తాము న్నది ఋశ్యమూక పర్వతముపైన గనుక, తమకెట్టి కీడు కలుగదని సుగ్రీవుని మంత్రియైన హనుమంతుడు తన ప్రభువునకు ధైర్యము చెప్పెను. సుగ్రీవుడు ఆ వచ్చుచున్న వారి వివరములు తెలుసుకొని రమ్మని హనుమంతుని పంపెను.

సుగ్రీవుని అనుజ్ఞ ప్రకారము హనుమంతుడు రామలక్ష్మణులను కలుసుకొనుటకు భిక్షురూపముతో బయలుదేరినాడు. హనుమంతుడు రామలక్ష్మణుల దగ్గరకు వచ్చి రాజ్యపాలన చేయవలసిన వారనియు, మునులవలె కనబడుచున్నారని, జటావల్కలములు ధరించి ఈవిధముగ అడవులకు రావలసిన కారణమేమిటని వారిని ప్రశ్నించెను. (3–11)

వారు హనుమంతుని మాటలకు బదులివ్వక మునుపే తన వివరములు చెప్పసాగెను. తన ప్రభువు సుగ్రీవుడను వానరరాజనియు అతడు సద్గుణ సంపన్నుడనియు, ఇతర వివరములన్నియు చెప్పి సుగ్రీవుడు రామలక్ష్మణుల స్నేహము కోరుచున్నాడనియు చెప్పెను. హనుమంతుని మాటలు విన్న రామునికి, హనుమంతుడు విశ్వసింప తగినవాడని నమ్మకము కలిగినది. సుగ్రీవ మైత్రికి ఎదురుచూచున్న సమయమున అతని మంత్రి తమ దగ్గరకు వచ్చినందులకు రామునకు ఆనందము కల్గినది. మరియు హనుమంతుని వాక్పటిమను రాముడు ప్రశంసించినాడు


ఎత్తిచూపి, "ఈవిధముగఎందుకు చేసితివనియుప్రశ్నించెను రాముడు ఏదోవిధంగ నచ్చచెప్పి వాలిని సంతృప్తిపరచెను. వాలి మరణానంతరం సుగ్రీవునికి కిష్కింధలో 32రాజ్యవానర పట్టాభిషేకం. అంగదునికి యౌవ రాజ్యాభిషేకం జరిగినది. తరువాత అందరు సంప్రదించుకొని వర్షా కాలం తరువాత సీతాన్వేషణ జరుగవలెనని నిశ్చయించిరి, అంతవరకు రామలక్ష్మణులు జనపథంన నుండక ఒక గుహలో నుండిరి? సుగ్రీవుడు సర్వమును మరచి కామోద్రిక్తుడై మధుపానం చేయుచు చేయుచు బాధ్యతారహితంగా నుండెను. ఈ విషయంను గుర్తించిన రామలక్ష్మణులు కోపం చెంది సుగ్రీవుని హెచ్చరించుటకు నిశ్చయించు కొనిరి. లక్ష్మణుడు కిష్కింధకు వెళ్ళి తార హనుమదాదులతో, వాలిని నేలకూల్చిన అస్త్రం ఇంకను రాముని వద్ద పదిలంగా నున్న దనియు, ఆపద ముంచుకొనివచ్చుటకు మునుపే సుగ్రీవునకు విషయం తెలుపవలయుననియు హెచ్చరించెను. తార హనుమంతుడు సుగ్రీవుని అపరాధంను, నిర్లక్ష్యంను ఎత్తిచూపి సీతాన్వేషణ ప్రయత్నంనకు ఆలస్యం చేయక ఏర్పాటు చేయవలెనని చెప్పిరి.

సుగ్రీవుడు వివిధ దిక్కులలో గల వానర వీరులందరిని రప్పించి శ్రీరామునితో, లక్ష్మణునితో సంప్రదించి, సీతాన్వేషణకై వారిని నలు దిక్కులకు పంపెను. అంగద, హనుమ, జాంబవంతాదులను దక్షిణదిక్కునకు పంపెను. హనుమంతునిదగ్గర శ్రీరాముడు తన అంగుళీయంను ఇచ్చి దానిని సీతాదేవికి ఇవ్వవలెనని కోరెను. ఒక మాసం పిదప తూర్పు, పడమర, ఉత్తర దిశలకు వెళ్ళిన వానరులు తిరిగి వచ్చిరి, దక్షిణదిశకు వెళ్లిన వానరులకు ఒక మాసం గడువు ముగిసినది సీతాదేవి జాడ తెలియలేదు. భయముతోనుండిన అంగదుడు సుగ్రీవుడు ఈ కారణంన తనను వధించును. అందువల

# శ్రీరామ పథము

## శ్రీమద్వాల్మీకి రామాయణము

## 6 (2) కిష్కింద కాండము



ప్రాయోపదేశమే శరణ్యమని నిశ్చయించెను. ఈసమయంన జటాయువు సోదరుడు సంపాతి, వీరి సంభాషణనంతయు విని, వీరికి కనీసం వాక్సహాయము చేయవలెనని సీతయొక్క ఉనికిని స్పష్టముగా చెప్పెను. ఆ తరువాత వానరులు మహేంద్ర గిరి చేరి సముద్రంలో నూరు యోజనముల దూరముగల లంకను ఎట్లు చేరుట, అని తలోచించిరి. అనేక తర్జన భర్జనల తరువాత, ఆంజనేయుడొక్కడే ఈ కార్యమును విజయవంతముగా పూర్తి చేసుకొని రాగలడని నిశ్చయించిన పిదప జాంబవంతుడు హనుమంతుని యశోధైర్య, సంపదను, బుద్ధికుశలతను వేనోళ్ళ పొగడి ఆ కార్యమునకు సుముఖునిగా చేసెను.

సముద్రలంఘనము చేయుటకు, హనుమంతుడు 33 మహేంద్రంగిరిపై ఉద్యుక్తుడైనాడు.

కిష్కింధాకాండము సంపూర్ణము

ఓం తత్సత్

## కిష్కింధకాండము - 6 (3) విశేషములు

32 కిష్కింధ : ఋశ్యమూక పర్వత సమీపమున నున్నది.

33 మహేంద్ర గిరి : తూర్పు కనుమలు

# సుందరకాండము

శ్లో॥ సుందరే సుందరో రామః సుందరే సుందరీ కథా
సుందరే సుందరీ సీతా సుందరే సుందరీ వనం
సుందరే సుందరీ కావ్యం సుందరే సుందరం కపిః
సుందరే సుందరం మంత్రం సుందరే సుందరే కిం వసుంధరం

శ్రీరామ దూతయైన హనుమంతుడు సీతను వెదకుటకై చారణులు సంచరించు గగనమార్గమున పోవుటకు 33 మహేంద్రపర్వముతమండి సిద్ధమైనాడు,

సూర్య, ఇంద్ర దేవులకు నమస్కరించి తన దేహమును పెంచి ఆకాశమున కెగిరి, ఉత్తరదిశనుండి దక్షిణదిశగా పోవుచుండెను. సముద్రుడు హనుమంతుని లంఘనమునకు ఆశ్చర్యచకితుడయ్యెను సముద్రుడు, రాముని పూర్వీకుడైన సగరునివలన వృద్ధిపొందినవాడు గనుక సాగరములో మునిగియున్న మైనాకుని పిలిచి "మైనాకుడా! నీవు పైకి లేచి అలసియున్న హనుమంతునికి అతిధ్యమిమ్ము" అని చెప్పెను. మైనాకుడు సాగరుని కోరికమేరకు హనుమంతుని సత్క-రించుటకు హనుమంతుని మార్గమునకు ఎదురుగా నిలచెను,
హనుమంతుడు దీనిని విఘ్నకారిగా తలచి తన రొమ్ముతో ఒక త్రోపు తోయగా హనుమంతుని వేగతీవ్రతను గ్రహించిన మైనాకుడు మనుష్య రూపము ధరించి హనుమంతునితో "నీ తండ్రి వాయుదేవుడు ఇంద్రుడి బారినుండి నన్ను కాపాడినాడు, కావున నిన్ను గౌరవించుట నాధర్మము అని చెప్పెను. అంతట హనుమంతుడు మైనాకునితో "నీ మధుర వాక్కులు నాకు అతిధ్యమైనవి, నేనెంత మాత్రము జాగుచేయక నా ప్రయాణమును సాగింపవలయును. నేనెచటను మార్గమధ్యమున ఆగనని మాట ఇచ్చితిని అనిచెప్పి మర్యాదనుపాటించి పర్వతమును

స్పృశించి మందహాసముతో ప్రయాణము సాగించెను. "నీకు జయమగు గాక" అని మైనాకుడు ఆశీర్వదించెను.

హనుమంతుని బుద్ధికుశలతను, బలపరాక్రమములను పరీక్షింప దలచి, దేవతలు గంధర్వులు, సిద్ధులు మహర్షులును సర్పములకు తల్లియగు సురసతో "సురసా! నీవు హనుమంతుని కార్యమునకు విఘ్నము కల్పించుము. అతని బుద్ధి, బలపరాక్రమములు పరీక్షింప వలయును." అని చెప్పిరి. సురస హనుమంతునికి అడ్డుపడి హనుమంతా! నాకు ఆహారంగా నిన్ను దేవతలు పంపినారు. నీవు తప్పించుకొనలేవు. నానోట ప్రవేశింపుము అని చెప్పగా హనుమంతుడు సీతను దర్శించి వచ్చిన తరువాత సురసకు ఆహారమయ్యెదనని ఎంత ప్రతిమాలినను వినలేదు. హనుమంతుని మ్రింగుటకు నోరు పెద్దదిగా చేసినది. హనుమంతుడు తన దేహమును చిన్నదిగా జేసుకొని సురస నోటిలో ప్రవేశించి, వెంటనే బయటపడినాడు. బ్రహ్మ సురసకిచ్చిన వరమునకు భంగము కాకుండ ప్రవర్తించిన హనుమంతుడు సురసకు నమస్కరించి సీతాన్వేషణకై ఆకాశమార్గమున బయలుదేరెను. సురస "కార్యసిద్ధి యగుగాక" అని ఆశీర్వదించెను. హనుమంతుని ప్రయాణము సాగుచున్నది. అతనిడి సింహిక యను రాక్షసి భక్షింప దలచి అతని నీడద్వారా అతనిని ఆకర్షింప మొదలిడెను. సుగ్రీవుడు సూచించిన దక్షిణ సముద్రములోని రాక్షసి యదియే అని గ్రహించి హనుమంతుడు తన శరీరమును పెంచెను. (II-41, 25. 26, 27)

రాక్షసి తన నోటిని పెంచెను. హనుమంతుడు అంతకుమించి తన శరీరమును పెంచసాగెను. మరల రాక్షసి తన నోటిని పెంచుచున్న సమయమున హనుమంతుడు తన శరీరమును బహు చిన్నదిగా చేసుకొని, సింహిక నోట ప్రవేశించి, దాని జీవస్థానమును చీల్చుకొని

బయటకు వచ్చెను. రాక్షసి మరణించినది, ఈ కార్యమును ఆకసము నుండి చూచిన సమస్త భూతములు, హనుమంతునితో నీ ధైర్యము, సూక్ష్మగ్రాహక శక్తి, వివేకము సామర్థ్యము ఈ నాలుగు గుణములు ఎవరి యందుండునో వారి కార్యసిద్ధికి సందేహములేదు అని చెప్పిరి.
(V 1 188, 189)

ఈవిధముగ హనుమంతుడు నూరుయోజనములు సముద్ర లంఘనము విక్రమోపేతముగ విజయవంతంగ ముగించి త్రికూట శిఖరంపై నున్న 34 లంకా నగరమును చూచెను. (V-2-2)

వివేకవంతుడైన హనుమంతుడు పరిస్థితులన్నియు ఆలోచించి, ఈవిధముగ నిశ్చయించెను. నేను సీతాదేవిని వెదకునపుడు రాక్షసులకు కనిపించకుండా శరీరమును చిన్నదిగా చేసుకొని రాత్రివేళ లంకాపురి ప్రవేశించుట మంచిది. సీతాదేవిని ఏకాంతముగ జూడవలయును. నాకంటె తెలివిగలవారెవరూలేరని గర్వించవక, సముద్రలంఘనము వ్యర్థముగాక నేను చతగాడివాడనను పేరు తెచ్చుకొనక శ్రీరాముని కార్యమునకు ఏ భంగము వాటిల్లక నాకాదేశించిన కార్యము అని విధముం సఫలీకృతము చేసుకొని రామునియొద్దకు పోవలయును
(V-2, 39, 40)

ఇన్ని జాగ్రత్తలతో హనుమంతుడు లంకానగర ప్రవేశము చేయుటకు వచ్చుచుండెను, లంకా పట్టణమును రక్షించుచున్న లంకా నగరాధిదేవత లంకిణి హనుమంతుని చూచినదీ. నీవెరవు? అని అడిగిన హనుమంతుడు ఆ రాక్షసితో నేను ఈ పట్టణము జూడవచ్చితిని పట్టణము సందర్శించిన తరువాత నా దారిన నేను పోయెదనని ఎన్ని విధముల నచ్చచెప్పినను వినక అరచేతితో హనుమంతుని కొట్టినది. హనుమంతు డాగ్రహించి తన ఎడమ పిడికిలతో ఒకపోటు పొడిచినాడు ఆ దెబ్బతో లంకిణి విలవిల

తన్నుకొని క్రింద పడిపోయిను, అవిధముగ పరాజితయైన లంకిణి హనుమంతుని జూచి "వానరోత్తమా! బ్రహ్మదేవుని వాక్కు ఫలించు బోవుచున్నది. ఏనాడు ఒక వానరుడు వచ్చి నిన్ను జయించునో ఆనాడే రాక్షసక్షయం ప్రారంభమగునని బ్రహ్మదేవుడు చెప్పెను. సీత కారణముగ శాపోపహతుడైన లంకేశ్వరునకు, లంకావాసులకు చేటు కాలం ప్రారంభమైనది. విజయుడవైన నీవు స్వేచ్ఛగా లంకాపురంలో ప్రవేశించి, సీతాదేవి దర్శనం చేసుకొనుము" (V-3-51)

హనుమంతుడు పురద్వారంగుండా ప్రవేశింపక ప్రాకారం దాటి, కుడికాలుంచక ఎడమకాలు పెట్టి ప్రవేశించెను. (V-4, 3)

రాజవీథులు. సందులు, గొందులు అందరి ఇండ్లు చూచినాడు, వేదమంత్రములు పఠించు రాక్షసులను చూచినాడు, రావణుని సైన్యం చూసెను. సీత ఎంతునను కానరాలేదు.

అంతఃపురములో ప్రవేశించినాడు. స్త్రీలు కామమోహితులై కొందరు నవ్వుచు. ఆడుచు, పాడుచు తమ ప్రియులతో సర్వమును మరచియుండిరి. కొందరు సంగీతము, నాట్యమున మునిగి తేలి ఆ వాద్యములపైన స్పృహ తప్పి పడియుండిరి. అనిత్యములైన శరీర సౌఖ్యముచేత ఇంతగా జీవితమును వృథాచేయు నాగరికతలు చాలా కాలం మనలేవు.

ఏ స్థలమును అలక్ష్యం చేయక వెదకినను హనుమంతునికి నిరాశయే మిగిలినది. సీత కనబడలేదు,

హనుమంతుడు ఓటమి నంగీకరింపక సీతాన్వేషణ ప్రారంభించెను

రావణునికి పరదారాజుపహరణమే జీవితధ్యేయం. అందువలన అచట కామమోహితులైన స్త్రీలు కాక మరెవరుందురు? తాను

కార్యార్థియై వచ్చినపుడు అటువంటి వారిని, అట్టి ప్రదేశములను హనుమంతునికి చూడకతప్పలేదు. కాని తను మనోవికారం పొందలేదు. ఎంత వెదకినను సీత కనబడలేదు. కాని ఈ మాట చెప్పితినేని శ్రీరాముడు బ్రతికయుండగలడా? ఇక నాకు ప్రాయోపదేశం తప్పదు అయినను మరణించి సాధించునదిఏమి? బ్రతికియున్నగదా శుభములు బడయవచ్చు అని నిశ్చయించెను (V-13-47)

సీతయే లేనిచో, రావణుని యజ్ఞపశువుగా శ్రీరాముని యొద్దకు తీసుకొనిపోవుదును అని తలచెను.

ఈవిధముగా హనుమంతుడు పురుష ప్రయత్నము చేసి, తిరిగి ఉత్సాహమును సమకూర్చుకొని మనస్సులో సీతారామలక్ష్మణులను, బ్రహ్మేంద, రుద్ర, యమ, వరుణ, వాయువులకు సమస్త దేవతలకు ధర్మార్థియై నమస్కరించి తిరిగి కార్యోన్ముఖుడయ్యెను, దేవతలు నాకు కార్యసిద్ధి కలిగింతురుగాక యని ప్రార్థించెను. V-1453,6465

ఇంతవరకు తాను చూచిన ప్రదేశములన్నియు అరిషడ్వర్గము లకు నిలయమైనవి. అచట సీత యుండునా?

ఇక హనుమంతునికి అన్ని శుభశకునములే. తన సమీపముననే కనులపండుగగా, ఫలవృక్షభరితమైనట్టియు, మనోహరముగా ఉండు జలాశయములు, సెలయేరులు, తామర కొలనులు శోభిల్లగా, తపో భూమివలె నున్న ఒక తపోవనము కనిపించినది. అదియే శోకములేని అశోకవనము. హనుమంతుడు అశోకవనమున ప్రవేశించెను. రావలసిన చోటునకే వచ్చినాడు సంధ్యాసమయమున నది యొద్దునకు సంధ్యో-పాసన (సంధ్యా వందనము) చేసుకొనుటకు, సీతాదేవి బ్రతికియుండిన తప్పక వచ్చునని హనుమంతుడు ఆమెకై నిరీక్షింపసాగెను. అట్లు

పరీకించుటలో, ఒకస్త్రీ రాక్షసస్త్రీలచే పర్యవేక్షింపబడి తలవెంట్రుకలకు తైల సంస్కారములేక, ఉపవాసముచేత కృశించి నలిగిన వస్త్రములతో దుఃఖితయై వచ్చుట చూచెను. ఆమె అగ్నిజ్వాలవలెను, శుక్లపక్ష ప్రారంభ సమయపు చంద్రలేఖవలె ప్రకాశించుచుండెను. V 5. 15, 19, 21, 25) హనుమంతుడు అనేకవిధములుగ ఆలోచించి ఆమె శ్రీరాముని ధర్మపత్నియేనని నిర్ణయించెను. పవిత్రకు విగ్రహరూపమైన ఆమెకు మనస్సులో నమస్కరించి ఆమెతో ఎట్లు సంభాషణ ప్రారంభింపవలయునో ఆలోచించుచు శింశుపా వృక్షముపై చిన్న నల్లపిల్లివలె కూర్చునియుండెను

ఇంతలో రావణుడు అనేకమంది స్త్రీలతో పరివేష్టితుడై సీత యున్న చోటికి వచ్చెను. సీత రావణునికి ఎన్నియో విధముల ధర్మమార్గను తెలిపెను. "రావణా నీ భార్యను గౌరవింపుము వారిని ఎవరైనా అగౌరవపరచినచో నీవు నిన్ను ఏవిధముగ సమర్ధించుకొనగలవు? "యధా రాజా తధా ప్రజా'' అని నీ ప్రజలు నీ స్వజనము నీ మార్గమే అనుసరించిన వివాహ వ్యవస్థ ఏమి కావలెను?" అనెను సీత ఎన్ని చెప్పినను రావణుడు వినలేదు. ఆమె పరుషవాక్యములు విన్న రావణునికి కోపము వచ్చినది. ఆమెతో "సీతా! గడువు కాలములోపల నీవు స్వయముగ నీవు నావశము కామన్న నిన్ను చంపి నీ మాంసముమ భుజించెదను ఇష్టములేని నిన్ను మాత్రము తాకను. నీకు మరణమే శరణ్యము." అని బెదిరించి వెళ్లిపోయెను. ఆ తరువాత రాక్షస స్త్రీలు ఆమె మనస్సు మార్చుటకై, ఆమెను అనేకవిధములుగ బాధపెట్టిరి. ఇవన్నియు చూచిన త్రిజట అను రాక్షసి తనకు స్వప్నములో వచ్చిన వృత్తాంతమును ఇట్లు చెప్పెను. "దేవీ! నీవు చింతింపకుము. నీ కష్టము లన్నియు తీరి శత్రు సంహరణానంతరము నీ భర్తను

చేరుకొనగలవు, రాముని దూతయగు వానరుడొకడు స్వర్ణలంక పూర్తిగ దహించినట్లు నాకు స్వప్నములో కనబడెను రావణుని వినాశము శ్రీరాముని జయము త్వరలోనే చూడగలవు.

చెట్టుపై నున్న హనుమంతుడు ఇది అంతయు వినెను. సందేహములేదు. ఈమెరయే నాతల్లి, సీతాదేవి. శ్రీరాముని ధర్మపత్ని అని సంతసించెను.

సీతమ్మ ఒంటరిగా ఉన్నసమయమున, తనను కాపాడువారెవరు లేరన్న నిరాశతో ఆత్మహత్యకు పూనుకొనెను. హనుమంతుడు ఇక ఆల సింపక శ్రీరామకథను సీతమ్మ వినునట్లుగా మధురమైన మాటలతోచాల చిన్నస్వరముతో కీర్తించెను. సీతాదేవికి ఇది స్వప్నమో లేక వాస్తవమో తెలియక చెట్టుమీదకి చూచెను. ధవళవస్త్రము ధరించి, తేజస్సుతో ప్రకాశించుచున్న ఒక వానరుడు కనిపించెను. స్వప్నములో వానరుడు కనబడుట అశుభముకదా? దుఃఖితయైన సీత మరలతేరుకొని నిద్రయే లేని నాకు స్వప్నమెక్కడిది? ఇది వాస్తవమే నన్న నిర్ణయమునకు వచ్చినది. ఆ తరువాత హనుమంతుడు అనేకవిధములైన ఆధారములతో తాను రాముని సందేశమునుకొనివచ్చినానని కిష్కింధలో సీతాపహరణము సరిగిన తరువాత, జరిగిన వృత్తాంతమంతయు చెప్పి, ఆమెకు అనేకవిధములుగ ధైర్యము చెప్పి ఆమెతో "తల్లి! శ్రీరామ కార్యమునకు నేను యథాశక్తిగా సాయపడుట నీ సంకల్పముతోనే జరుగుచున్నది. నిన్ను దర్శించితిని, "దృష్టేతి సీతా!" అన్న మధుర వాక్యము శ్రీరామచంద్రునికి చెప్పు భాగ్యము నీవు నాకు కల్పించితివి. శ్రీరాముడు తన అంగుళీయకమును నీకు నమ్మకము కలుగుటకై ఆనవాలుగా దాన్నిఇచ్చె , అని చెప్పి అంగుళీయకమును ప్రదానము చేసెను. (V-36 1 to 4)

"తల్లీ! నిన్ను చూచితినన్న నమ్మకము శ్రీరామునికి కలుగుటకై కృప జేసి ఏదయిన ఒక గురుతునిమ్ము" ఇక అంతయు నీయిచ్ఛామాత్రముగ జరుగవలయు అని చెప్పి ఒక ప్రక్కగా నిలుచుకొని వినయవిధేయతతో ఆమె ఆజ్ఞకొరకు ఎదురుచూచుచుండెను.

సీతాదేవి "హనుమా! నేను భద్రముగ దాచుకొనియుండిన ఈ చూడామణిని శ్రీరామున కిమ్ము" అని చెప్పెను. హనుమంతుడు సీతాదేవికి ప్రదక్షిణ నమస్కారములు చేసి అమ్మా! నిన్ను దర్శించి శ్రీరామునికి శుభవార్త అందించుటకు త్వరపడుచున్నాను. నా శరీరం మాత్రమే ఇచట నున్నది. నా మనస్సు శ్రీరాముని చేరినదిఅనిచెప్పెను. **(V-38, 68 to 73)**

హనుమంతుడు రెట్టించిన ఉత్సాహంతో విక్రమోపితుడై శ్రీరాముని చేరుటకు ఉద్యమించెను, సీతాదేవి హనుమంతుని చూచి హనుమా! నిన్ను చూచుటవలన నాదుఃఖం కొంచెం తగ్గినదీ. కుమారా! నీవు ఒక దినం ఇచ్చట ఉండి కొంత విశ్రమించి పోరాదా! నీవిప్పుడే పోవుదునేని నా దుఃఖం వృద్ధియై మరణించినను మరణింతును, అని చెప్పెను. **V-89 18 to 22)**

ఈ మాటలు సీతాదేవి దైవమాహాత్మ్యమైన తన సంకల్పమును హనుమంతుని నిమిత్తమాత్రుని జేసి జరిపించవలయునని సూచించు చున్నవి,

హనుమంతు ఇచట గుంచి కదలి వచ్చి కొంత ఆలోచనలో పడ్డాడు. రాముడు నిర్దేశించిన సీతాన్వేషణ సీతా దర్శన కార్యములు సఫలీకృతమైనవి. అంతమాత్రమున కార్యము పూర్తి అయినదని భావింపలేం. కావున ఒకానొకడు పూర్వ కార్యమునకు ప్రతిరూపం:

కాని ఇతర కార్యమునుకూడ సాధించనేని అతడు కార్యసాధకు డనిపించుకొనగలడు. రాక్షసుల విషయములో కార్యసాధనకు సామ, దాన, భేదములు పనికిరావు. కావున దండోపాయము అనివార్యం. సీతాదేవి నిర్దేశించిన ఒక్క దినములో దండోపాయమున రావణునిబలం, పరివారబలం యుద్ధసంసిద్ధత తెలుసుకొనవలయును. ఇక తాను సాధించబోవు సంభ్రమాశ్చర్యములు కలిగించు విక్రమోపేతమైన శౌర్యబలం, బుద్ధిబలం రావణునికి స్పష్టము కావలయును. ఇదియే సీతాదేవి సంకల్పము.

హనుమంతుడు కయ్యమునకు కాలు దువ్వుచు అశోకవనమును ధ్వంసము చేసెను. కయ్యము ప్రారంభమైనది.

హనుమంతుడు సేనాధిపతులను, మంత్రికుమారులను, బాలుడు విక్రమోపేతుడైన రావణుని కుమారుడైన అక్షయ కుమారుని సంహరించెను. పరాజయమును అడ్డుకొనుటకు రావణుడు శస్త్రాస్త్ర విశారదుడైన ఇంద్రజిత్తును పంపెను. అన్ని ఉపాయములు ఫలించక పోగా. ఇంద్రజిత్తు హనుమంతుని బ్రహ్మాస్త్రముతో కట్టివేసెను. హనుమంతుడు బ్రహ్మదేవునిగౌరవించి నిశ్చేష్టుడయ్యెను. ఆసమయంన రాక్షసులు చేష్టలు తగ్గియున్న హనుమంతుని త్రాళ్ళతో బంధించిరి. వెంటనే బ్రహ్మాస్త్ర ప్రభావము విడిపోయినది. అయినను స్వకార్య దురంధరుడైన హనుమంతుడు రావణునితో సమావేశమునకు తాను బందియై ఇంద్రజిత్తును సమీపించెను. హనుమంతుడు మహాసభలో రావణునితో శ్రీరామ పరాక్రమమును, ప్రత్యేకముగ ఖరదూషణ త్రిశిరుల సంహారమును, వాలి సంహారమును విశదముగ చెప్పెను. సీతాదేవిని శ్రీరామున కప్పజెప్పి అతని శరణు వేడుమనెను. రావణుడు కోపించి హనుమంతుని చంపుడని ఆజ్ఞాపించెను. విభీషణుడు కలుగ,

జేసుకొని, దూత వధ అధర్మమని, దానికిమారుగ అంగవిహీనునిగ జేయవచ్చునని సూచించెను. తోకను నిప్పంటించి, లంకాపురమంతయు త్రిప్పుడని రావణుడాజ్ఞాపించెను. రావణుని ఆజ్ఞప్రకారం హనుమంతుని గుడ్డలు చుట్టి నూనెలో ముంచి తోకకు నిప్పు అంటించి వాడవాడలా త్రిప్పుచుండిరి.

ఈ విషయం తెలిసిన సీతాదేవి "నేను పతి సేవజేయుదాననేని హనుమంతునికి తోకలో వున్న అగ్ని చల్లబడుగాక" అని అగ్నిదేవుని ప్రార్థించెను. (V-53, 28, 29)

వాయుదేవుడు తన కుమారునిపై చల్లగా వీచినాడు. హనుమంతు డాశ్చర్యపడి "సీతాదేవి దయవలన నా తండ్రి వాయుదేవునికిని అగ్నిదేవునికినిగల మైత్రివలన శ్రీరాముని ప్రభావమువలన ఈ అగ్ని హోత్రుడు నన్ను దహించలేదు. (V-53-30)

లంకా పట్టణము పూర్తిగ దగ్ధమైనది హనుమంతుడు మండుచున్న తోకను సముద్రములో చల్లార్చెను హనుమంతుడు అశోకవనములోని సీతనుగూర్చి ఆందోళన పడినాడు. సీతకు ఏదయిన అపాయము కలిగినదని సందేహించి పరితపించెను, ఈ పరిస్థితులలో మారుతికి కొన్ని శుభశకునములు కనిపించినవి. సీతాదేవి పతివ్రత, అగ్నినీ అగ్ని దహించునా? ఆమె తన తపఃప్రభావముచేత పాతివ్రత మహిమచేత అగ్నినికూడ దహింప సమర్థురాలు. ఇట్లు పలుమారులు తలపోయుచుండగా చారణులు నగరమంతయు దహింపబడినను సీతాదేవి క్షేమముగా వున్నది అని పలికిన మాటలు హనుమంతునికి ధైర్యము కలిగించినవి. హనుమంతుడు చెంతకెరిగి, ఆమెకు నమస్కరించి తల్లీ! నా భాగ్యవశమున మీరు క్షేమముగా నుండుట చూచితిని అని పలికెను, సీతాదేవి ఆదరముతో హనుమా! కార్యభార

మంతయు నీపై నున్నది. శ్రీరాముడు రావణ వధానంతరము నన్ను చేకొనిపోవునట్లు చూడుము అని చెప్పెను.

హనుమంతుడు తిరిగి మహేంద్రపర్వతము చేరి వానరవృద్ధులకు యువరాజైన అంగదునకు నమస్కరించి, దృష్ట్వా స్సీతేతి! కనబడినది సీత అను అర్థవంతమును అమృతతుల్యమును అగు శుభవార్తను నివేదించి తన సీతాన్వేషణ కార్యముయొక్క సారాంశము చెప్పినాడు' వానరులందరు ఆనందభరితులైరి వానరులు తమ విజయోత్సవమును కిష్కింధ దరిదాపుల నున్న మధువనములో జరుపుకొనిరి. మధు వనమాల, దధిముఖుడు. వానరులు మధువనమును పాడుచేయు చున్నారని సుగ్రీవునకు విన్నవించెను. సుగ్రీవుడు. హనుమంతునికి కనబడినదని గ్రహించిను అంగదాదుల త్వరగా రమ్మనమని ఆజ్ఞాపించెను.

హనుమంతుడు అంగదాదులతో వచ్చి సుగ్రీవునకు రామునకు నమస్కరించి శ్రీరామునితో సీతాన్వేషణ వృత్తాంతమును వివరముగా చెప్పెను. పాతివ్రత్యముతో వెలుగుచున్న సీతాదేవి క్షేమముగాయున్నది అని నివేదించెను. సీతాదేవియొక్క సందేశమును, ఆమె దీనపరిస్థితిని వివరించి, ఆమె నెల దినములకన్న ఎక్కువ బ్రతికి యుండదన్న ప్రతిజ్ఞ శ్రీరాముని కెఱుకపరచుచు సీత యిచ్చిన చూడామణిని రామునకు ప్రదానము చేసెను.


సుందరకాండము సంపూర్ణము

ఓం తత్స.

# శ్రీరామ పథము

## శ్రీమద్వాల్మీకి రామాయణము

### 7 (2) సుందర కాండము



# 8 (I) యుద్ధకాండము

శ్రీరాముడు హనుమంతుడు చెప్పిన శుభ సమాచారములు విని "ఈ మహత్కార్యమిట్టిదని చెప్పుటకు సాధ్యముకానిదని ప్రశంసించెను మరియు శ్రీరాముడు హృదయపూర్వకంగ హనుమంతుని కౌగిలించు కొనెను. (VII-12, 13)

సుగ్రీవుడు శ్రీరాముని ప్రోత్సహించుచు "మన సైన్యం సముద్రం దాటుటకు ఏదయిన ఉపాయమును చూడవలయును. నాకు శుభ శకునములు కనబడుచున్నవి. మీకు జయం తప్పక కలుగును" అని చెప్పెను.

32 కిష్కింధ నుండి శ్రీరాముడు తనకనుకూలమైన హస్తానక్షత్ర యుక్త ముహూర్తమున ససైన్యముగ బయలుదేరె. ఎవరెవరును ఏ ఏ స్థలములలో నుండి సర్వరక్షణతో ముందుకు సాగవలయునో నిర్ణయించినారు. ఈవిధంగ పగలనక రాత్రి యనక ప్రయాణము చేయుచు సహ్యమలయ పర్వతములమీదుగ 33 మహేంద్రపర్వతం చేరినారు. అచటి నుండి అందరు సాగరతీరంనకు వచ్చినారు. సేనాధిపతియైన నలుడు యుద్ధశాస్త్ర విశారదుడు సముద్రంను దాటుటకు అందరుమ చేరి శ్రీరామ లక్ష్మణులతో ఉపాయమాలోచించినారు.

ఈ పరిస్థితులలో శ్రీరాముడు వానరసైన్యంతో సముద్రతీరంనకు చేరినాడని రావణునకు తెలియ వచ్చినది.

ఒక వానరమాత్రుడు అభేద్యమగు లంకలో ప్రవేశించి సీతను చూచి ఎందరినో వధించి లంకా పట్టణమును తగులబెట్టిన సాహస కార్యములను రావణుడు తలచుకొని నిరుత్సాహముతో తమ్ములను కుమారులను అష్టవర్గమును, మంత్రి సామంతులను సమావేశపరచి

వారితో ఈవిధంగ చెప్పెను. "మీరందరు నాకు శ్రేయోభిలాషులు, శ్రీరాముడు తన పరాక్రమముచేత ఎంతటి పనినైనను చేయగలడు. మనకు యుద్ధం తప్పనట్లులేదు, మనకు ఏది హితమో మీరుగా చక్కగా ఆలోచించి చెప్పవలయును, రావణునియొక్క సభలో చాల మంది రావణుని వీరోచిత కార్యములను, ఇంద్రజిత్తు శౌర్యములను ప్రశంసిస్తూ యుద్ధమునకు పురికొల్పినారు,

విభీషణు మధ్యలో కలుగజేసుకొని "సోదరా! మన బలమును గూర్చి వివరించినపుడు సత్రుబలంను గురించి కూడ బాగా ఆలోచించ వలెను. జనస్థానములో శ్రీరాముని పరాక్రమం అనన్యసామాన్యం. మరియు అపజయమెరుగనివాడు, మనం పరదారాపహరణము అన్న అపకీర్తికరమైన పాపం చేసియున్నాము. సీత కారణమున ఒక గొప్ప ఆపద సంభవించియున్నదీ. రామునితో విరోధము పెట్టుకొనుట క్షేమకరం కాదు. నా ప్రార్థనను అంగీకరించి సీతను రామునికి సమర్పింపుము" అని చెప్పెన్ను (VI-9-23)

రావణుడు విభీషణుని హిత వాక్యములను తిరస్కరించెను.

రావణు మరల సభను సమావేశపరచెను. "సీతను రామునకు సమర్పించు ఆలోచన నాకులేదు, రామలక్ష్మణులను వధించి మనము సుఖముగా నుండగల మార్గమ్మును నివేదింపుడు," అని నొక్కి వక్కాణించెన్ను. ఈవిధముగ సభ్యుల ఆలోచనలకు విలువ నివ్వక తన ఏకాభిప్రాయమ్మును చెప్పెను. ఇది వినిన కుంభకర్ణుడు కోపముతో "మాతో ఎవ్వరితోగాని ఆలోచింపకయే సీతను బలాత్కారముగతెచ్చితివి రాముడు నిన్నింకను చంపకుండుట మా అదృష్టమే. ముందు చేయ వలసిన పనిని వెనుక, వెనుక చేయవలసి పనిని ముందు ఎవ్వడు చేయునో, అతడు మంచిచెడ్డలు తెలిసినవాడుకాడు, (VI 1-32)

ఈ మాటలు వినిన రావణుడు ఆగ్రహించినాడు. విభీషణుడు యుద్ధోన్మాద వచనములను ఖండించి, రాక్షస కులమునకు క్షేమకరము లైన హిత వాక్యములను మరల చెప్పుచూ, సీతాదేవిని శ్రీరాముని కర్పించుట మంచిదని చెప్పెను. రావణుడు విభీషణునిపై ఆగ్రహించి "నీవు నాకు దాయాదివి నాకు భయమునే కలిగించు చున్నావు. నీవు కుల పాంశండవు, నీవు మాతో నుండతగవు" అని చెప్పెను.

ఈ విధముగ విభీషణుడు శ్రీరామునికి శరణాగతుడగుట సంభవించినది సేతు బంధనము.

సముద్ర తీరమున ససైన్యముగ విడిచి చేసియున్న శ్రీరాముడు దర్భశయనుడై. సముద్రునికి అంజలి ఘటించి లంకకు వారధి కట్టుటకు తనకు సహాయము చేయమని ప్రార్థించెను. మౌనములోనున్న సముద్రునిపై శ్రీరాముడాగ్రహించి సముద్రమును సంక్షోభించుటకై ధనుర్బాణములను తీసుకొనెను. భీతిచెందిన సముద్రుడు ప్రత్యక్షమై "శ్రీరామా! నన్ను శోషింపజేయుట ప్రకృతి విరుద్ధము. కావున నలుని సహాయముతో నాయందు సేతువును నిర్మింపజేయుము. నేను దానిని భరింతును." అని చెప్పెను. ఈ విధముగ సేతు బంధనము జరిగెను. శ్రీరాముడు ససైన్యముగ 34 లంకా ద్వారమున నుపస్థితుడయ్యెను.

శ్రీరాముడు ధర్మయుద్ధ నిర్వహణ రాజనీతి ననుసరించి రావణుని యొద్దకు అంగదుని రాయబారముకొరకు పంపెను. రాయబారము విఫలముకాగా, అంగదుడు అచటి ప్రాకారములు పడగొట్టి శ్రీరాముని సన్నిధానమునకు చేరెను.

యుద్ధము ప్రారంభమైనది. రాత్రనక, పగలన యుద్ధము ఘోరముగా జరుగుచున్నది. యుద్ధములో శ్రీరామునిచేత ప్రముఖులైన

రాక్షస నాయకులు, రాక్షస సైన్యము హతులైరి. ఈ పరిస్థితులలో ఇంద్రజిత్తు అదృశ్యుడై, నాగపాశముచేత రామలక్ష్మణులను బంధించెను. కొంతసేపటికి శ్రీరాముడు మూర్ఛనుండి తేరుకొన్నాడు లక్ష్మణుడు యింకను మూర్ఛితుడై యుండుట చూచి శోకతప్తుడైనాడు. ఇంతలో ఒక పెనుగాలి వీచినది. వెంటనే గరుత్మంతుడు సాక్షాత్కరించి నాకు రామ లక్ష్మణులను శరరూపమున బంధించిన నాగములు నశించినవి. గరుత్మంతుని యొక్క స్పర్శవలన రామలక్ష్మణుల బల పరాక్రమములు ద్విగుణీకృతములైనవి. యుద్ధము జరుగుచునే యున్నది. వేలాది రాక్షసులు హతులైరి. హతశేషులైన రాక్షసులందరు లంకలోనికి పలాయనమైనారు. ఇట్టి క్లిష్ట పరిస్థితులో రావణుడు స్వయముగా తానే యుద్ధము చేయని యెడల అపజయము తప్పదని యుద్ధమునకు బయలుదేరెను.

ఇంద్రజిత్తు మొదలగు మహావీరులను లంకాపుర రక్షణకొరకు పంపి తానుక్కడె రామునితో యుద్ధమునకు పూనుకొనెను.

లక్ష్మణుడు రావణునెదుర్కొనెను. హనుమంతుడు తన అర చేతితో రావణుని కొట్టెను. రావణుడు మూర్ఛిల్లెను. కొంతసేపటికి మూర్ఛనుండి తేరుకొని శ్రీరామునితో యుద్ధమునకు ప్రక్రమించెను. శ్రీరాముడు రావణుని రథమును అశ్వములను, ధ్వజ, చిత్రములను సారథిని ఓడించినాడు. రావణుని సర్వాంగములను కిరీటమును వజ్రాయుధమువంటి శరములచే ప్రహరించినాడు. పరాజితుడైన రావణునితో శ్రీరాముడు. "రావణా! క్షతగాత్రుడవై అలసి యున్నావు. కావున నిన్ను. నీకు అనుజ్ఞ నిచ్చినాను. నీవు నీ గృహమున కరిగి, విశ్రాంతి తీసుకొని మరలరమ్ము" అని దయ దలచి వదలెను.

(V1 59-142-143)

రావణుడు పరాజితుడై లంకలోనికి పారిపోయినాడు. రావణుడు భంగపాటుతో విచారక్రాంతుడై. "ఈ విపత్కర సమయములో కుంభకర్ణుడు తప్ప,రామలక్ష్మణులను, వానరసైన్యమును ఎదుర్కొనజాలరవి నిశ్చయించి, "కుంభకర్ణుని నిదుర లేపుడ"ని రాక్షసుల నాజ్ఞాపించెను.

రాక్షసులు కుంభకర్ణుని నిదుర లేపిరి, కుంభకర్ణుడు రావణుని యొద్దకు వచ్చెను. రావణుడు కుంభకర్ణుని కౌగిలించుకొని అతనితో, "శ్రీరాముడు ససైన్యముగ సముద్రమును దాటి లంకను నిర్మూలము చేయుచున్నాడు. మేటి వీరులెల్లరు మరణించిరి. ఈ సమయమున నీవు నన్ను రక్షించవలయును." అనిచెప్పెను. కుంభకర్ణుడు నవ్వుచు" మన మనుకున్నంత పని అయినది. నీవు నా హితబోధము విస్మరించినావు. నీ పాప ఫలమును నీవు అనుభవించుచున్నావు. నీవు కామాంధుడవై కన్నుగానక. మాతో ఎవ్వరితోను ఆలోచింపక. దానివలన ఏర్పడు బాధలను గుర్తింపక. ఒక మహాపాప కార్యమును చేసి కుత్తుకపైకి తెచ్చుకొన్నావు." అని చెప్పెను (VI 63-18 to 21)

తరువాత సోదరుని పరిస్థితిని చూచి కుంభకర్ణుడు రావణునికి ధైర్యము చెప్పుచూ "నీవు బాధపడవలసిన పనిలేదు. నేను యుద్ధమునకు బయలు దేరుచున్నాను." అని చెప్పెను.

కుంభకర్ణుడు వానర సైన్యము నంతయు కకావికలముచేసి వారిని భయభ్రాంతులనుచేసి, లక్షలాదీ సైనికులను సంహరించెను.

ఈ పరిస్థితులలో శ్రీరాముడు వాయువ్యాస్త్రమును ప్రయోగించి, కుంభకర్ణుని పాదములను హస్తములను ఖండించెను. మూర్చితుడైన కుంభకర్ణుని శిరస్సును ఇంద్ర నిర్మితమైన ఒక దివ్య బాణముతో తెగవేసెను.

తరువాత జరిగిన యుద్ధములో, అకంపనుండు, మహోదరుడు మొదలగు మహావీరులు చంపబడిరి.

రావణుడు, తన అకార్యమును, మొండిపట్టు, వదలక వీరోచితముగ తన జ్యేష్ట కుమారుడు, భావిసామ్రాట్టు అగు ఇంద్రజిత్తును యుద్ధమునకు పంపెను.

ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రమును ప్రయోగించి రామలక్ష్మణులను వానర సేన ప్రముఖులను మూర్ఛితులను గావించినాడు, జాంబవంతుడు, హనుమంతుడు, విభీషణుడు మూర్ఛనుండి తేరుకొని, శ్రీరామ లక్ష్మణులకు స్మృతిని తెప్పించుటకు ఆలోచించినారు, జాంబవంతుడు హనుమంతునితో "నాయనా! నీవు తప్పమరెవరు రామలక్ష్మణులను మన సైన్యమును రక్షింపలేరు. కావున నీవు సముద్రమును దాటి హిమాలయమునకు వెళ్లుము. అచట ఓషధీ పర్వతమున్నది, ఆ పర్వత శిఖరముపై మృత సంజీవకరణి, విశల్యకరణి, సావర్ణకరణి, సంధాన కరణి, అను నాలుగు దివ్య ఓషధులు కలవు, ఆ ఓషధములను తీసుకొని వేగిరగమురమ్ము, వాయుపుత్రుడవైన నీవు మాత్రమే అందరికి ప్రాణదానము చేయగలవు" అని చెప్పెను.

హనుమంతుడు జాంబవంతుని ఆశీర్వాదము పొంది మలయ పర్వతము నెక్కి, శ్రీరామునికి నమస్కరించి తన దేహమును పెంచి ఆకాశమునకు ఎగిరినాడు. వాయువేగముతో హిమాలయ పర్వతమునకు చేరెను. ఆ పర్వత మధ్యమునగల ఓషధీ పర్వతమును గుర్తించి ఓషధములను వెదకుట వలన సమయ భంగమగునని భావించి ఆ పర్వత శిఖరమునే పెకలించి తీసుకొని లంకలోని యుద్ధభూమికి

చేరినాడు. మూర్ఛిల్లిన రామలక్ష్మణులు వానరులు ఆ ఓషధుల గంధ మును ఆఘ్రాణించిన వెంటనే స్వస్థులైరి,

మరల యుద్ధము ప్రారంభమైనది, హనుమంతుడు ఒషధ పర్వతమును యథాస్థానమునకు చెర్చెను,

రాక్షసులందరు దుఃఖించు సమయమున సుగ్రీవుని ఆలోచన ప్రకారము వానరులు రెండవసారి లంకను పూర్తిగ కాల్చివేసిరి. ఇంద్రజిత్తు యథాశాస్త్రముగా హోమముచేసి. అంతర్ధానమై వానర సహితముగ రామలక్ష్మణులను అస్త్ర శస్త్రములతో ఎదుర్కొనెను వెంటనే శ్రీరాముడు ఇంద్రజిత్తును తన దివ్యాయుధముచే వధింప బూనగా, రామ సంకల్పమును గ్రహించిన ఇంద్రజిత్తు యుద్ధమును చాలించి లంకకు తిరిగి వెళ్లిపోయెను. ఇంద్రజిత్తు ఇక తనకు నికుంభ లా హోమము తప్పదని, అది పూర్తి అగు వరకు రామ లక్ష్మణులు దుఃఖ నిమగ్నులై యుండవలయునని, మాయా సీతను కల్పించి దానిని చంపుటకు యుద్ధభూమికి తీసుకొని వచ్చెను, సీతను వధింతు నని ప్రకటించి ఖడ్గముతో మాయాసీతను వధించెను,

యుద్ధభూమిలో హాహాకారములు బయలుదేరెను. ఈ సమయ మున విభీషణుడు కలుగ జేసుకొని, ఇంద్రజిత్తుచే చంపబడినది. మాయా సీతయని, నిజసీత కాదని అందరికి ధైరగము కలుగజేసెను

శ్రీరామునితో విభీషణుడు. "ఇంద్రజిత్తు ఇప్పుడు నికుంభలా హోమము చేయుచున్నాడు, ఆ హోమము నిర్విఘ్నముగా జరిగినచో ఇంద్రజీత్తును జయించుట కెవరీకిని సాధ్యముకాదు. హోమము భగ్నము చేయువానిచే అతనికి మరణమున్నది, ఇది బ్రహ్మ వాక్కు" అని చెప్పెను

శ్రీరాముడు లక్ష్మణుని ఇంద్రజిత్తుపైకి యుద్ధమునకు పంపెను.

ఇట్టి పరిస్థితులలో ఇంద్రజిత్తు నికుంభిలా హోమమును పూర్తి చేయకనేయే లక్ష్మణు నెదుర్కొనెను. భయంకరమైన యుద్ధము తరు వాత లక్ష్మణుడు బాణ సంధానము, శ్రీరాముని ధర్మముపై ఆనబెట్టి ఇంద్రజిత్తుపై ప్రయోగించెను (VI 91–73)

ఇంద్రజిత్తు మరణ వార్తవిని రావణుడు పరితాపము చెంది ఇంతటికి సీతయే కదా కారణమని కోపించి సీతను వధించుటకు బయలుదేరెను. కాని సుపార్శ్వుడు కలుగజేసుకొని "స్త్రీ వధ భీరుత్వ మునకు నిదర్శనము నీ కోపము రామునిపై చూపింపుము" అని చెప్పెను.

రామ, రావణ యుద్ధము ప్రారంభమైనది. రావణుడు లక్ష్మ ణునిపై మయ నిర్మితమైన అమోఘమైన శక్తిని ప్రయోగించెను. లక్ష్మణుడు మూర్ఛిల్లెను. లక్ష్మణుడు మరణించెనని దుఃఖించు చుండగా, సుషేణుడు రామునితో, లక్ష్మణుడు జీవించి యున్నాడ నియు, హనుమంతునిచే మరల ఓషధీ పర్వతమును తీసుకొని రావలె ననియు చెప్పెను.

హనుమంతుడు ఓషధి పర్వతమును తెచ్చినాడు లక్ష్మణుడు స్మృతిలోనికి వచ్చెను. మరణించిన వానరు లందరు సజీవులైరి.

యుద్ధము తిరిగి ప్రారంభమైనది. తత్సమయమున, రావణుడు రథస్థుడై యుండుటయును, శ్రీరాముడు నేలపై నిలబడి యుద్ధము చేయుట సరికాదని, దేవేంద్రుడు తన రథమును సారథియైన మాత లిని శ్రీరాముని యొద్దకు పంపెను.

రామ రావణ యుద్ధము ప్రచండముగ జరుగు చున్నది. రావణుడు విజృంభించుచున్నాడు. ఆ సమయమున రామునికి బాణము సంధించుటకు కూడ వీలుకాలేదు. కాని రాముడు, తన దివ్యాస్త్రములచే రావణుని పరాజితుని చేసినాడు. రావణుడు యుద్ధభూమినుండి నిష్క్రమించెను.

యుద్ధానంతరము రాముడు అలిసిపోయి ఆర్తుడై యుండేను. ఆ సమయమున శ్రీరామునికి అగస్త్యమహర్షి ఉత్సాహమును, శత్రువును జయించగల శక్తిని కలిగించు అదిత్య హృదయమును ఉపదేశించెను

శ్రీరాముడు ఆచమనము చేసి, ఆదిత్యహృదయమును ముమ్మారు జపింపగా, సూర్యభగవానుడు విజయము కలుగవలెనని ఆశీర్వదించెను

రామ రావణ యుద్ధము మరల ప్రారంభమయ్యెను. అది భయంకరముగా, అంతము లేనిదిగా తయారైనది దీనిని తిలకించిన దేవ, మానవ, ఋషి, గంధర్వ గణము లు, "రామ, రావణ యుద్ధము రామ, రావణ యుద్ధమునకే పోల్చవలెనని పొగడిరి. ఈ విధము న ఒక్క బిగిన ఏడు అహోరాత్రములు యుద్ధము జరిగినది.

(VI 110-23,24)

నిర్విరామముగా జరుగుచున్న ఈ యుద్ధమును గమనించిన మాతలి, రామునితో, "శ్రీరామా! ఈ యుద్ధమును పరిసమాప్తిచేయుము అగస్త్య మహర్షి ప్రసాదించిన బ్రహ్మాస్త్రముతో రావణుని వధింపు" మని చెప్పెను.

రావణ సంహారము జరిగినది. శ్రీరాముడు విభీషణుని లంకకు పట్టాభిషిక్తుని జేసె తన ప్రతిజ్ఞను నిలుపుకొనేను.

మండోదరి రావణుని మరణ వార్తవిని యుద్ధభూమికి వచ్చినది. రాక్షస చక్రవర్తి కటిక నేలపైపడియున్నాడు. దేహమంతయు అస్త్ర శస్త్రముల ఘాతముల చేత తీవ్రముగ పీడింపబడి యున్నది, ఇట్టి పరిస్థితి మండోదరి తనప్రాణ నాథునిచూచి, "నీవు ముల్లోకములను జయించిన మహావీరుడవు" అట్టి నీవు ఒక మనుష్యమాత్రుని చేత పరాజితుడవై మరణించుటకు ముఖ్యకారణము మహా పతివ్రతయైన సీతను, ఇంద్రియలోలత్వముతో చెఱపట్టుటయే. నీవు సీతాదేవిని స్పృశించిన మరుక్షణమే మండిపోవలసినవాడవు. కాని, నీ తపస్సు నిన్నుకాపాడినది. తుదకు సీత యొక్క తపఃప్రభావాగ్నిలో నీవు దగ్ధమైనావు ప్రతి ప్రాణియును వాని వాని కర్మఫలమును అనుభవింప వలయును. నీవు చేసిన పాపమువలననే నీవు నశించినావు" (VI 114-24 to 26) అని మూర్ఛిల్లినది.

తరువాత విభీషణుడు రాముని అనుమతితో, రావణునికి ఉత్తరక్రియలు జరిపించెను.

తదనంతరము శ్రీరాముడు లంకానగరము ప్రవేశించి విభీషణునికి మంత్ర యుక్తముగ పట్టాభిషేకము చేయించెను.

శ్రీరాముడు హనుమంతునితో, "నేను, లక్ష్మణుడు, సుగ్రీవుడు మున్నగు వారందరము క్షేమముగా యున్నాము, రావణుడు హతుడైనాడు. అని సీతతో చెప్పి ఆమె సందేశమును కొనిరమ్ము". అని ఆదేశించెను. హనుమంతుడు అశోకవనముననున్న సీతాదేవి వద్దకుపోయి అన్ని విషయములను తెలిపెను. సీత చాలా ఆనందించి, తన భర్తను, లక్ష్మణుని చూడవలయునని హనుమంతునితో రామునికి ప్రతి సందేశమును పంపెను. హనుమంతుడు రాముని సన్నిధికి చేరి సీతాదేవి సందేశమును తెలిపెను. అంతట శ్రీరాముడు సీతకు శిరఃస్నానము చెయించి సర్వా

లంకారములలో తన వద్దకు కొని రమ్మని ఆజ్ఞాపించెను తద్విథముగా సర్వాభరణాలంకృతియైన సీతాదేవిని శ్రీరాముని యొద్దకు తీసుకొని వచ్చెను. చిరకాల విరహము ననుభవించిన సీతాదేవి లక్ష్మణ సమేతుడైన రామచంద్రుని చూచి, "ఆర్యాపుత్రా!" అని సంభోదించినది. ఆమె తన మాటలను పూర్తిచేయక మునుపే శ్రీరాముడు, "సీతా! నేను చేసిన రణ పరిశ్రమ నీ కొరకు కాదని ఎరుంగుము. క్షత్రియ ధర్మము ననుసరించి. నా భార్య నపహరించిన శతృవైన రావణుని నిర్మూలించి నా ప్రతిజ్ఞ నిలుపుకొంటిని, నా వంశ గౌరవమును రక్షించుకొనుటయే నా ముఖ్యోద్దేశ్యము ఇకనీతో నాకవసరములేదు. నీ ఇష్టము వచ్చినచోటికి పోవచ్చునని సీతను పరిత్యజించెను,

సీతాదేవి శ్రీరాముని అర్థ రహితమైన కఠోర వాక్యములు విని కృంగిపోయెను. తన్ను తాను ఓదార్చుకొని, శ్రీరామునితో. "ఓ వీరుడా! ఒక పామరుడు, ఒక స్త్రీతో మర్యాద రహితముగా పలుకునట్లు పలుకుచున్నావు. ఎవరో కొందరు దుష్ట స్త్రీలు వున్నంత మాత్రమున సమస్త స్త్రీ జాతిని శంకించి అపమానించుట భావ్యము కాదు. నేను వివశగా నుండగా రావణుడు నన్ను స్పృసించినాడు. అది నా తప్పుగాదు. మన మధ్దరము అన్యోన్యముగ చిరకాలము అరమరికలు లేక పవిత్రముగా దాంపత్య ధర్మమును అవలంభించితిమి. ఇవన్నియు తెలిసిన నీవు నా స్వభావమును గుర్తింపకున్నచో నేను పూర్తిగా హతమైనట్లే నీవు క్రోధ పరవశుడవై, ఒక పామరుని వలె, ఒక అల్పుని వలె మాటలాడితివి. ఈ మహా జన సమక్షమున నన్ను త్యజింతివి. ఈ విషయము ఇంతకు పూర్వమే హనుమంతునితో నివేదించి యుండిన నేను అనాడే ప్రాణ త్యాగము చేసుకొని యుండుదును. నీకు, నీ మిత్రులకు ఈ శ్రమ తప్పి యుండును. ఈ మిథ్యాపవాదమును భరించి బ్రతికి యుండుట నాకు దుష్కరము. ఈ పరిస్థితులలో నాకు అగ్ని ప్రవేశమే

శరణ్యము." అని లక్ష్మణుని చితి పేర్చుమని కోరినది.

(VI 118-15 to 24 VI 119-5 to 19)

సీతాదేవి అగ్నిప్రవేశము చేయుచు "నా చారిత్రము నిష్కలంక మైనదేని, నా భర్త ఆరోపించిన దోషము లన్నియు అసత్యమైనదేని, ఈ అగ్నిహోత్రుడు నన్ను రక్షించుగాక." అని పలికి అగ్నిప్రవేశము చేసెను. (VI 119-24 to 30)

బ్రహ్మ, మహాదేవుడు, దిక్పాలకులు, పితృదేవతలు ప్రత్యక్షమై "రామా! నీవు సృష్టి, స్థితి, లయ కారకుడైన పరమాత్మవు. స్వ స్వ రూపమును మరచి, కేవలము ఒక ప్రాకృతునివలె, జగన్మాత అగ్ని ప్రవేశము చేయుటచూచి ఊరకుండుట భావ్యముకాదు. అనిరి.

(VI 120 - 6,7)

బ్రహ్మ కల్పించుకొని, రామునితో, "రామా! నీవు సాక్షాత్తు మహా విష్ణువు." అని చెప్పగానే అగ్నిహోత్రుడు అగ్ని నుండి సీతాదేవిని తీసుకొనివచ్చి, శ్రీరామునికి సమర్పించి, రామునితో "రామచంద్రా! సీతాదేవి మనసా, వాచా, కర్మణా, ధర్మము నెప్పుడు అతిక్రమింప లేదు, నిన్ను వివాహము మొదలుగా నీడవలె సర్వకాల సర్వావస్థ లందు అనుసరించి, సదా ధర్మచరిత అయినది. కావున పతితపావని యైన నీ ధర్మపత్నిని పరిగ్రహింపుము" అనెను. (VI 121-6)

శ్రీరాముడు దశరథాదులతో "సీత పవిత్రయని నాకు తెలుసు, కాని ప్రపంచమునకు ఈ విషయమును తెలియజేయుట నాకర్తవ్యము మరియు సీత తన ప్రభావము చేతనే తనను రక్షించు కొనగలదు, సీతను రావణుడు మనస్సుచేత గూడ అతిక్రమింపలేదు. సూర్యుని

ప్రభ, సూర్యుని కంటె భిన్నము కానట్లు సీత నా నుండి భిన్నము కాదు." అని ధృవీకరించి, సీతను పరిగ్రహించెను.

(VI 121-13 to 20)

శ్రీరాముడు తన పరివారముతో పుష్పక విమానములో అందరిని అధిరోహింప జేసె అయోధ్యకు బయలుదేరెను. శ్రీరాముడు పుష్పక విమానములో సీతాదేవికి, సీతాపహరణము తరువాత సంఘటనలు విపులముగ వివరించెను.

సీతా లక్ష్మణులతో సహా శ్రీరాముడు 15 భరద్వాజా శ్రమము చేరెను.

అప్పటకి వన వాసము పదునాలుగు సంవత్సరములు పూర్తి యైనది,

శ్రీరాముడు మహర్షితో, "స్వామీ; అయోధ్య సుభిక్షముగా నున్నదా? భరతుని పరిపాలనము చక్కగా నున్నదా? మా తల్లులందరు క్షేమమేగదా?" అని అడిగెను. భరద్వాజమహర్షి "భరతుడు నీ పాదుకలను పురస్కరించుకొని పరిపాలన కావించుచు, నీరాకకై ఎదురు చూచు చున్నాడు, అయోధ్యయందు అందరు క్షేమమే" అని చెప్పెను.

శ్రీరాముడు కొంతసేపు ఆలోచించి, హనుమంతునితో నిట్లనెను, "హనుమంతుడా! నీ విపుడు అయోధ్యకు పోవలసియున్నది. దారిలో గుహుని కలుసుకొని మా క్షేమ సమాచారములు తెలుపుము. తరువాత అయోధ్యకు పోయి భరతుని కలుసుకొని వనవాస కాలమందు జరిగిన అన్ని విషయములను సవిస్తరముగా తెలుపుము, సుగ్రీవ విభీషణుల చమేతుటవై. నేను సీతాలక్ష్మణులతో భరద్వాజాశ్రమమునకు వచ్చి

యున్ని విషయము తెలుపుము. నీ మాటలు విన్న భరతుని ముఖములో ఏరేమే మార్పులు కలుగుచున్నదో మెలకువగా గ్రహింపుము, నా రాకను గురించి ఏమనుకొనుచున్నాడో భరతుని మాటలు, చూపులు ముఖ వర్ణము పరిశీలించి అతని అభిప్రాయమును గుర్తింపుము. అనుభవించు చున్న రాజ్యమును వదలు కొనుట, ఎట్టివానికైనను కష్టముగనే యుండును. అట్లు భరతునికి రాజ్యకాంక్షకలదేని రాజ్యమును అతనికే వదలి వేయుదము" అని చెప్పిపంపెను. (VI 128 – 11–16)

హనుమంతుడు మనుష్యరూపము ధరించి ఆకాశ మార్గమున ప్రయాణము చేయుచు, మార్గమధ్యమున గుహునికి కుశల వార్తలు నెరిగించి. అయోధ్యకు క్రోసెడు దూరములో 21 నందిగ్రామములో నున్న భరతునే చూచినాడు

భరతుడు జటాజనములు దాల్చి కృశించి బ్రహ్మతేజస్సుతో వెలుగు చున్నాడు. శ్రీరాముని ప్రతినిధిగా రామ పాదుకలను పురస్కరించుకొని రాజ్యపాలనము చేయుచున్నాడు.

హనుమంతుడు భరతునికి అంజలి ఘటించి, "ధర్మమూర్తీ! శ్రీరాముడు సీతాలక్ష్మణ సమేతుడై ఇచ్చటికి వచ్చుచున్నాడు, తమ క్షమ సమాచారమును మీకు తెలియజేయుమని నన్ను ముందుగా పంపి నాడు" అని చెప్పెను.

హనుమంతుని మధుర వాక్కులు విన్నంతనే, భరతుడు ఆనంద పరవశుడై సొమ్మసిల్లినాడు. కొంతసేపటికి తేరుకొని, హనుమంతుని కౌగిలించుకొని " నీవు ఈ ప్రియ వాక్యములు చెప్పి నాకు ఆనందము మును కలిగించితివి. నేను సీతారామ లక్ష్మణులను చిత్రకూటము నుండి వదలిన తరువాత, ఈ నాటి వరకు జరిగిన విషయములనూ

సవిస్తరముగ వివరింపుమ"ని కోరెను, హనుమంతుడు అన్ని విషయము లను వివరముగా చెప్పెను.

భరతుడు రామపాదుకలను శిరస్సుపై ధరించి, మంత్రులతో తల్లులతో శ్రీరామునికి స్వాగత మిచ్చుటకు ఎదురు చూచు చుండెను. ఇంతలో పుష్పక విమానారుఢుడై శ్రీరాముడు సీతా లక్ష్మణులు పరిజనములతో వచ్చెను, ప్రతిజ్ఞ తీర్చి వచ్చిన శ్రీరామునికి, భరతుడు స్వాగతమిచ్చి పూజించినాడు శ్రీరాముడు భరతుని అంకపీఠమున చేర్చి ఆశీర్వదించెను మరియు, తల్లులకు వసిష్ఠ భగవానికి ప్రజలందరికి అభివాధనము చేసెను. భరతుడు పాదుకలను శ్రీరాముని పాదములకు స్వయముగా తొడిగి "శ్రీరామా! నీ రాజ్యము నీ కప్పగించుచున్నాను "అని చెప్పెను.

శ్రీరాముడు సపరివారముగా 1. అయోధ్యా నగరము ప్రవేశించెను శ్రీరాముడు తన వనవాసము జయప్రదముగా ముగియుటకు సహాయ మొనర్చిన వారందరికి తగిన సత్కారము చేయుమని భరతునికి ఆ దేచించెను.

వ్యష్టుడు భరతునితో "శ్రీరాముని సముద్రజలము తో పట్టాభిషేక సమయమున అభిషేకము చేయవలయును అని చెప్పెను. అవిధముగనే జాంబవంతుడు, హనుమంతుడు వేగదర్శి, ఋషభుడు, సుషేణుడు, అయిదు వందల నదుల నుండి నాలుగు సముద్రములనుండి అభిషేక జలము పూర్ణకలసములతో తెచ్చిరి.

## శ్రీరామపట్టాభిషేకము

పరిశుద్ధుడును, బ్రహ్మఋషియనగు వసిష్ఠ మహర్షి సీతారాముల నిద్దరిని రత్నమయ సింహాసనము మీద ఆశీనుల చేసెను. వామ దేవుడు కాశ్యపుడు గౌతముడు మున్నగు ఋషిపుంగవులు సమేతుడై సుగంధ యుక్తమైన నదీజలములు, సాగర జలములతో సీతారాములకు అభిషేక ము చేసినారు ఋత్విజులు పౌరులు మహొత్సవమున పాల్గొనిరి దేవతలు

అకసమున నుండి పుష్పవర్షమును కురిపించెరి శత్రుఘ్నుడు సీతారాము లకు శ్వేత ఛత్రము పట్టెను సుగ్రీవుడు విభీషముడు చామరములు వీచినారు.

కులగురువులు వసిష్ఠుడు తల్లులందరి సమక్షమున పట్టాభిషిక్తులైన సీతారాములతో మీప్రజలను మీరు తల్లిదండ్రులవలె పరిపాలించు శక్తి ఆయురారోగ్యములు భగవంతుడు మీకు ప్రసాదించుగాక "అని ఆశీర్వదించెను.

పట్టాభిషెకానంతరము శ్రీరాముడు సింహాసీనుడై ఒక్కొక్కరిని పేరు పేటన పిలిచి సన్మానించెను తరువాత శ్రీరాముడు సీతాదేవికి చంద్ర కిరణ సమప్రభమైె కాంచనన ముక్తాహారమొసంగినాడు సీతాదేవి శ్రీరాముని వంక దృష్ఠని నిలిపినది. ఇంగితజ్ఞుడైన శ్రీరాముడు సీతాదేవి మనస్సుగ్రహించి దేవి! పౌరషము పరాక్రమము బుద్ధియు ఎవరియందు కలదో ఆమహాత్మునకిమ్ము "అని చెప్పెను" సీతాదేవి తదను రుణముగా అముక్తాహారమును హనుమంతునికి ప్రసాదించెను (VI – 131–77)

శ్రీరాముడు 11 వేలు సంవత్సరములు సురక్షముగా ప్రజారంజకముగా పరిపాలించెను చరిత్రలో రామరాజ్యము అన్ననానుడి సార్థకమైనది.

మహర్షి వాల్మీకి విరచిత శ్రీ మద్రామాయణము చదివిన వారు విన్నవారు కుటుంబ వృద్ధి. ధన ధాన్యాభివృద్ధి కలుగును కోరిన కార్యములు ఫలించెను

అయుష్యమారోగ్యకరం యశస్యం సౌభ్రాతృకరం బుద్ధికరం సుఖంచ
శ్రోతవ్యమే తన్నియమేన సద్భిరాఖ్యాన యోజిసక్కర వృద్ధి కామైర్రి.
శ్రీరామచంద్ర శ్చితపారి జాతః సమస్త కళ్యాణ గుణాభిరామః
సీతాముఖాంభోరుహ చంచరీకో నిరంతరం మంగళమాత నోతుః

మంగళ మహత్ శ్రీశ్రీశ్రీ

N

NOT TO SCALE


# శ్రీరామ పథము

## శ్రీమద్వాల్మీకి రామాయణము

8 (2) **యుద్ధకాండము**

శ్రీరాముడు కిష్కింద నుండి లంకకు వెడలుట → → →

| | |
|---|---|
| 32) కిష్కింద | 1) అయోధ్య |
| 33) మహేంద్రపర్వతము | 15) భరద్వాజాశ్రమము |
| 34) లంకానగరము | 21) నందిగ్రామము |



## 8 (3) యుద్ధకాండమున విశేషములు

రామేశ్వరము: రామేశ్వర ద్వీపము భారత భూ భాగము నుండి సాంబన్ మార్గము చే వేరుచేయబడియున్నది. ఇచటి దేవాలయము శివుని దేవాలయము ఇచట శివునికి రామేశ్వరుడని పేరు శ్రీరామునిచే ప్రతిష్ఠింపబడిన రామేశ్వరుని దేవాలయము రామనాదునకు చెందిదన ప్రసిద్ధ సపతులచే నిర్మింపబడినది (L–CXXV–21)

సేతు బంధనం ఆడమ్స్ బ్రిడ్జి ఇచటి జలములు తాడులేండుటకు కారణము సముద్రములో అంతరితముగా వున్న రాతి గుటల ప్రదేశ మగుటరేమే బహుళ మహేంద్ర పర్వతముల భాగమై ఉండవచ్చును ధనుస్కోటి (ధనుతీర్థ) రామేశ్వరము నుండి 11 1/2 మైళ్ల దూరము లో వున్నది. ఈ ద్వీపము యొక్క తూర్పు అగ్రముననున్నది లక్ష్మణుడు తన బాణపుకొనచే సముద్రములోనికి గుచ్చెను ఈ ప్రదేశము నందును షోక్కటితీర్థమని స్కాందపురాణములో చేప్పబడినది సేతు బంధన కాండ

రామనాతు దక్షిణమునగల తిరుప్పళని ఒక విష్ణాలయము గలదు శ్రీరాముడు లంకకు పోవునపుడు ఇచట విశ్రాంతి తీసుకొనెను మరియు సమంద్రరాజు శ్రీరామునికి నస్కరించి ఇచటపాక్ జలసంధి వారది నిర్మించుకొనుటకు సమ్మతించెను ఈ వారధినే ఆడమ్స్ బ్రిడ్జి అందురు (L–XX–IInd CXXV)

34. లంకానగరము – సింహళము (సిలోన) పూర్వము లంక అని పిల్లవబడుచున్నదే (సిలోన్)క్రీస్తుకు పూర్వము సుమారు 543 బెంగాలుకు చెందిన విజయ సింహచే జయంపబడిన తరువాత ఈ లంకకు సింహల అను పేరు వచ్చినది.

12వ శతాబ్దము (AD)లో జీవించిన ధమ్మకిట్టి దాతవంశ గ్రంథకర్త సింహళము లంక (Idendentical) అని తెలిపను.

The Places mentioned in the Uttara Khandan of the Ramayane have not mentioned as this book apyrears to be a latter addilion

Ref pages 41, 42. His toricity of Raruagane and Indo Aruyan Seciety in India and cylen

Se. De. M.A. BL. I.E S. Retired


శ్రీరామ పథము
శ్రీమద్వాల్మీకి రామాయణము
NOT TO SCALE
U.S.S.R.
చైనా
SATADRU
INDUS
మగధ


బాలకాండము
1) అయోధ్య
2) కోసల
3) సరయూనది
3ఎ) మానస సరోవరము
4) విశ్వామిత్రుడు శ్రీరామునికి బల, అతిబల విద్యలుపదేశించిన ప్రదేశము.
5) కామాశ్రమము (సరయు, గంగా సంగమ ప్రదేశము
6) తాటకావనము (మలదకరూశ దేశములు)
7) సిద్ధాశ్రమము
8) శోణానదీ తీరమున విశ్రమ స్థానము
9) గంగాతీరమున విశ్రమ స్థానము
10) విశాలనగరము
11) గౌతమాశ్రమము
12) మిథిల
అయోధ్యకాండము
13) తమసానది
14) శృంగిబేరిపురము
15) భరద్వాజాశ్రమము
16) వాల్మీకి ఆశ్రమము
17) చిత్రకూటము
18) హస్తినాపురము
19) కురుజాంగం
20) గిరివ్రజము
21) నందిగ్రామము
22) అత్రిమహాముని ఆశ్రమము
అరణ్యకాండము
23) దండకారణ్యము
24) శరభంగ ఆశ్రమము
25) సుతీక్ష్ణఆశ్రమము
26) అగస్త్యభ్రాత ఆశ్రమము
27) అగస్త్యాశ్రమము
28) పంచవటి
29) జనస్థానము
30) పంపాసరోవరము
31) ఋశ్యమూకపర్వతము
కిష్కింధకాండము
32) కిష్కింధ
33) మహేంద్రపర్వము
సుందరకాండము
యుద్ధకాండము
34) లంకానగరము